News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :245 | ఖమ్మం | గురువారం, అక్టోబర్ 8, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కోట్లాది మంది భారతీయుల విశ్వాసమే నా అతిపెద్ద బలం

- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు
- 'సేవే లక్ష్యంగా స్వయంసేవకులు'
- తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదు
- దేశ సాంస్కృతిక ఆత్మను కాపాడుతూ, భారత్‌కు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అనేక మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తనకు అండగా ఉన్నారు.
- ఒకప్పుడు మనకు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేది
- ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోంది



## ఎన్నికల కమిషనర్ల నియామకాల తీర్పు రికాల్‌పై పిటిషన్



- స్వీకరించిన సుప్రీంకోర్టు
- ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై సుప్రీంకోర్టులో మరో కీలక మలుపు
- నాటి తీర్పును వెనక్కి తీసుకోవాలంటూ పిటిషన్ దాఖలైంది
- పిటిషన్‌ను పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి వెల్లడి



## పొదుపుమంత్రం పాటించక తప్పదు!

- నీటి సరఫరా తగ్గి తలపట్టుకుంటున్న జలమండలి
- ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు అధికం కావడంతో హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సమస్య ముప్పు
- ప్రతి ఒక్కరూ నీటిని బాధ్యతగా వాడుకోవాలని జలమండలి అంటోంది.

హైదరాబాద్

కృష్ణమ్మ కరుణిస్తున్నా, గోదారి గొంతు తడుపుతున్నా హైదరాబాద్ మహానగరం దప్పిక తీరడం లేదు. దాహంతో అల్లాడిపోతున్న ప్రాంతాలు ఏటికేడు పెరుగుతూనే ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావంతో నైరుతి తీవ్ర నిరాశ మిగల్చగా వర్షాభావ పరిస్థితులు నగరంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అడుగంటిన భూగర్భజలాలతో బోరుబావులు ఎండిపోతుండగా రిజర్వాయర్లలో నీటి మట్టాలు గణనీయంగా పడిపోతుండటం కలవరపెడుతోంది. వివరాలు 2లో..

## సీఈసీ రాజీనామా చేసే వరకు
# పోరాడతాం

- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో మోదీ రాజీనామా చేయించాలి
- ఆందోళనను అడ్డుకోవడం మోదీ, అమిత్ షా.. నిరంకుశత్వానికి నిదర్శనం
- సర్‌ను తక్షణమే నిలిపివేయాలి
- ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోంది
- ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ ఓట్ల టార్గెట్‌గా కుట్ర జరుగుతోంది
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాడతాం
- ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐని వాడేవారు. ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారు




హైదరాబాద్

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యయుతంగా చేపట్టిన ఆందోళనలను అడ్డుకోవడం మోదీ, అమిత్ షా నిరంకుశత్వానికి నిదర్శమని మండిపడ్డారు. పోలీసులు అరెస్టు చేసిన రాహుల్, ప్రియాంకలను కలిసేందుకు యత్నించిన రేవంత్‌రెడ్డి, కేరళం సీఎం సతీశన్‌లను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల చర్యను రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దిల్లీలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. "ఇది కాంగ్రెస్ సమస్య కాదు, ఈ దేశ ప్రజల సమస్య అందుకే ప్రధాని మోదీ మీరు భావోద్వేగానికి గురికాకండి. జ్ఞానేశ్‌కుమార్‌తో రాజీనామా చేయించండి. రాజ్యాంగాన్ని కాపాడేందుకు, పేద ప్రజలు ఓటు వేసేందుకు ఈ ఎన్నికల సంఘాన్ని ఉపయోగించండి. లేకపోతే ఈ ఉద్యమం ఆపేది లేదు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో రోడ్డు నుంచి పార్లమెంట్ దాకా, ఏం జరిగినా సరే, మేము నిశ్శబ్దంగా వివరాలు 2లో..



ఎంపీలను కొడతారా

## ఇక్కడి నుంచి కదిలేదే లేదు

- నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన
- జంతర్ మంతర్‌వైపు వెళ్తున్న ఇండియా కూటమి ఎంపీలను అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
- నేలపై పడుకొని నిరసన తెలిపిన ప్రియాంక గాంధీ
- పోలీసులు తనను గాయపరిచి కింద పడేశారని ఆగ్రహం!



## యూపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆరాధన మిశ్రా..

- బ్రాహ్మణ ఓట్లపై కాంగ్రెస్ గురి
- యూపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బ్రాహ్మణ నేత ఆరాధన మిశ్రా నియామకం
- బ్రాహ్మణ ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ పాత వ్యూహం
- 2017లోనూ ప్రశాంత్ కిశోర్ సలహాతో ఇదే ప్రయోగం విఫలం

## దసరాకు ప్రత్యేక బస్సులు సిద్ధం

- దసరాకు 7,000 ప్రత్యేక బస్సులు..
- 30 మంది ఉంటే ఇంటికే వచ్చి పికప్: టీజీఎస్ఆర్టీసీ
- రాష్ట్రంలోని వివిధ జోన్ల నుంచి వేల సంఖ్యలో సర్వీసుల ఏర్పాటు
- ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సవరించిన టికెట్ ధరలు అమలు
- అక్టోబర్ 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం




హైదరాబాద్

దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికులు తమ స్వగ్రామాలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా చేరుకునేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు బుధవారం ప్రకటించింది. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, కరీంనగర్ జోన్ పరిధిలో అత్యధికంగా 3,533 బస్సులు (ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1,175, వరంగల్ 530, ఖమ్మం 678) వివరాలు 2లో..

## యాదాద్రి పవర్ ప్లాంట్
# పాపం ఎవరిది



- డిస్కంలను ప్రైవేటుపరం చేసే ఆలోచన ఏమీ లేదు
- ఎల్‌నినో ఎఫెక్ట్‌తో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది
- తాజాగా రోజువారీ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరుకుంది.
- కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ సంస్థలను బలోపేతం చేస్తుంది
- కొందరు నేతలు తప్పుడు సమాచారంతో ప్రజలను గందరగోళ పరుస్తున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా, ప్రైవేటీకరణ అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. విద్యుత్ సంస్థలను లిస్టెడ్ కంపెనీలుగా మార్చే ప్రతిపాదన లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ సంస్థలను బలోపేతం చేస్తుందన్న భట్టి కొందరు నేతలు తప్పుడు సమాచారంతో ప్రజలను గందరగోళ పరుస్తున్నారని మండిపడ్డారు. బాధ్యత గల ప్రతిపక్ష నేతలు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని భట్టి సూచించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు కనీసం బొగ్గు కేటాయింపులు లేకుండానే కర్మాగారం నిర్మించిన బీఆర్ఎస్ రాష్ట్రంపై వివరాలు 2లో..



## ఢిల్లీలో కుప్పకూలిన 5 అంతస్తుల భవనం

- గర్భిణి, చిన్నారితో సహ ముగ్గురు మృతి
- సీమాపురిలో భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతి
- మరో ఎనిమిది మందికి గాయాలు

# పొదుపుమంత్రం పాటించక తప్పదు!

-మొదటిపేజీ తరువాయి

పెరుగుతున్న తాగునీటి సమస్యకు తగ్గట్లు జలమండలి తాగునీటిని సరఫరా చేయలేకపోతుంది. ప్రతి బొట్టును సర్దుబాటు చేస్తూ తాగునీటి అవసరాలను తీరుస్తోంది. అయినా భాగ్యనగరంలోని చాలా బస్తీలు, శివారు ప్రాంతాలు నీటి కోసం అల్లాడిపోతున్నాయి. కోటిన్నరకు పైగా జనాభా ఉన్న భాగ్యనగరానికి కృష్ణా, గోదావరి జలాలతో పాటు సింగూరు, మంజీరా, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ దాహం తీరుస్తున్నాయి.



### 100 నుంచి 200 ఎంజీడీల నీరు అవసరం

ఈ రిజర్వాయర్ల నుంచి నిత్యం జలమండలి దాదాపు 600 ఎం?జీడీల నీటిని అంటే 227 కోట్ల 12 లక్షల 46 వేల లీటర్లను సేకరించి సరఫరా చేస్తోంది. కృష్ణానది నుంచి 270 ఎంజీడీలు, గోదావరి నుంచి 162 ఎం?జీడీలు, సింగూరు, మంజీరా నుంచి 120 ఎం?జీడీలు, జంట జలాశయాల నుంచి 45 ఎం?జీడీల తాగునీరు జలమండలి పరిధిలోని 14న్నర లక్షల కనెక్షన్లకు సరఫరా అవుతోంది. అయితే ప్రజల అవసరాలకు మరో 100 నుంచి 200 ఎం?జీడీల నీరు అవసరమవుతోంది. లోటు వర్షపాతంతో బోరుబావులు ఎండిపోవడం వల్ల తమపై ఒత్తిడి పెరుగుతోందని జలమండలి చెబుతోంది. గృహాలతో పాటు వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం జలమండలి నీటిపై ఆధారపడటం వల్ల ఇతర ప్రాంతాల్లో కొరత తలెత్తుతోందని స్పష్టం చేస్తోంది. "ఇప్పుడు మనకు డిమాండ్? 700, 750 ఎంజీడీల నీరు ఉంది. ఇప్పుడు సరఫరా చేస్తున్న 600 ఎంజీడీల నీరు అది మొత్తం నగరానికి సరిపోవాలి. కానీ జనవరి నుంచి జూన్?, జులై ఇలా మెల్లగా భూగర్భజలాలు తగ్గిపోతున్నాయి. దీంతో ఆ గ్రౌండ్ వాటర్‌ను సైతం మమ్మల్నే సరఫరా చేయమంటు న్నారు. భూగర్భజలాలను పెంపొందించుకో వాలని ఎన్నో సార్లు మేము చెప్పాం. కానీ దానికి కొంతమంది మాత్రమే స్పందించారు. ఇంకా కొంతమంది ఈ రోజుకు కూడా రియక్ట్? కాలేదు. వాళ్లకు ఈ ఎండాకాలంలో ఇబ్బందికరంగా మారుతుంది"

### పంపింగ్ ద్వారా తాగునీటి సరఫరా

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు బాగా తగ్గాయి. 2025లో సెప్టెంబర్ చివరి నాటికి అన్ని ప్రాజెక్టుల్లో కలిపి 25 టీఎంసీల నిల్వ ఉంది. ఈ ఏడాది 15 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇప్పటికే సింగూరు, మంజీరా డెడ్ స్టోరేజీకి దగ్గరలో ఉండగా వారం నుంచి అత్యవసర పంపింగ్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. జంట జలాశయాల్లో గతేడాది సెప్టెంబరుతో పోలిస్తే నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయి. జూన్?లో స్వల్పంగా వరద వచ్చినప్పటికీ తర్వాత ఆశించిన వర్షాలు లేక పరివాహక ప్రాంతాలు ఎండిపోతున్నాయి. "ఇప్పుడు భూగర్భజలాల్ని అనవసరంగా వాడితే రేపు అవి కూడా దొరకవు. అత్యవసర పంపింగ్? ద్వారా కొన్ని ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నాం. మనం ఇప్పుడు ఇచ్చే నీళ్ల 95 శాతం సరిపోవాలి. సరిపోవట్లేదంటే అదనంగా వాడుతున్నామని అర్థం. ఎల్?నినో కారణంగా వర్షపాతం తగ్గింది. ఇప్పుడే మనం స్పందించాలి. దీనికి అందరూ సహకరించాలి"

### శివారు ప్రాంతాలకు అందించటం సవాలే

నగరానికి ప్రధాన దిక్కైన నాగార్జున సాగర్?, గోదావరి పంపింగ్ పాయింట్ల వద్ద నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. అధికారుల అంచనా ప్రకారం ప్రస్తుత నీటి నిల్వలు రానున్న మూడు నెలలకే సరిపోతాయని భావిస్తున్నారు. మరోవైపు శివారు మున్సిపాలిటీలను గ్రేటర్?లో కలపడంతో వాటికి నీళ్ల ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం జలమండలికే అప్పగించింది. కోర్ సిటీలోనే అరకొరగా నీటిని అందిస్తోన్న జలమండలికి శివారు ప్రాంతాలకు నీరు అందించడం సవాలుగా మారింది. ఆ లోటును భర్తీ చేసేందుకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా సాధ్యమైన త్వరగా ఆచరణలోకి రావడం లేదు. చాలా ప్రాంతాలకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. దీంతో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను నగర ప్రజలు అర్థం చేసుకొని నీటి దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని జలమండలి కోరుతోంది.

# 3 వేల చెట్లు...300 కోట్లు.. వీటి రివకరీ ఎవరు చేస్తారు...



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ ను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం భారీ హెచ్ సి ఐ టి ఐ ప్రాజెక్టును ప్రతిపాదించింది. అయితే ఇందులో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. దాదాపు 1090 కోట్ల అంచనాథ దీనిని చేపట్టాలని ప్రభుత్వం భావించింది. ఫ్లై ఓవర్లు.. అండర్ పాస్ లు నిర్మించాలని అనుకుంది. అయితే దీనిని ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పక్కనపెట్టింది. అయితే దీని అర్థం కేబీఆర్ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు పూర్తిగా రద్దు అయిపోయిందని కాదు.. దీని స్థానంలో కొత్త కాన్సెప్ట్ తో ఎలివేటెడ్ కారిడార్ ను తీసుకొస్తున్నది.కె.వి.ఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రభుత్వం గతంలో భారీగా ప్రణాళిక రూపొందించింది. పలు జంక్షన్ ల వద్ద ఫ్లై ఓవర్లు.. అండర్ పాసులు.. స్టీల్ బ్రిడ్జిలు నిర్మించాలని అనుకుంది. 2024 లో ముందుగా ఈ పనులకు పరిపాలన అనుమతి తీసుకుంది. మొత్తంగా వీటి విలువ 826 కోట్లు అని అంచనావేసింది. ఆ తర్వాత వీటి విలువ పెరిగిపోయింది. మొత్తంగా 1090 కోట్లకు చేరుకుంది. కె.వి.ఆర్ పార్కు చుట్టూ ఉన్న ఎకో సెన్సిటివ్ జోన్ లో చెట్ల తొలగింపు విషయంలో న్యాయపరమైన అడ్డంకులు వచ్చాయి. దీంతో పనులు ముందుకు సాగలేదు. 2026 ఆగస్టులో కె.వి.ఆర్ పార్కు చుట్టూ క్లాక్ వైస్ వన్ వే ట్రాఫిక్ సిస్టంలో హైదరాబాద్ పోలీసులు అందుబాటులో తీసుకొచ్చారు. ముందుగా వాహనదారులకు కొంత గందరగోళం ఎదురైంది. ఆ తర్వాత సిగ్నల్ ప్రాంతాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోయింది. దీంతో ట్రాఫిక్ సమస్య కాస్త తగ్గిపోయింది.. ఇటీవల ట్రాఫిక్ పోలీస్ కమిషనర్.. జిహెచ్ఎంసి కమిషనర్ కలిసి పరిస్థితిని సమీక్షించారు. వన్ వే విధానం సజావుగా సాగుతున్నట్టు గుర్తించారు.వన్ వే తో ట్రాఫిక్ మొత్తాన్ని సమర్థవంతంగా నిర్వహించగలిగితే వందల కోట్లు ఖర్చు చేసి ప్రతి జంక్షన్ వద్ద భారీ నిర్మాణాలు ఎందుకు అనే ప్రశ్న తెరమీదకి వచ్చింది. దీంతో పాత హెచ్ సిటీ విధానాన్ని పక్కనపెట్టి కొత్త పరిష్కారం మీద జిహెచ్ఎంసి దృష్టి పెట్టింది. అంటే కేబీఆర్ ఫ్లైఓవర్లు పూర్తిగా క్యాన్సిల్.. కాకపోతే పాత డిజైన్ మాత్రం కొనసాగుతుంది. మొత్తం హెచ్ సి ఐ టి ఈ ఆలోచన మాత్రం అలానే ఉంటుంది. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ అక్టోబర్ 3న పాత ప్రణాళికలోని పలు ఫ్లై ఓవర్లు.. అండర్ పాస్ లను తొలగిస్తూ సవరించిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.రోడ్ నెంబర్ 45.. ఫిలింనగర్.. మహారాజా అగ్రసేన్.. క్యాన్సర్ హాస్పిటల్ వంటి ప్రాంతాలలో ప్రతిపాదించిన పలు నిర్మాణాలను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ పక్కన పెట్టాలని నిర్ణయించింది. అదేవిధంగా ఎన్ఎఫ్సీఎల్ జంక్షన్.. టీవీ9 జంక్షన్ వద్ద ఉన్న కొన్ని పాత ప్రతిపాదనలు మారే అవకాశం ఉంది.. పంజాగుట్ట ఎన్ఎఫ్సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్పోస్ట్ వరకు దాదాపు నాలుగు నాలుగు కిలోమీటర్ల ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్రతిపాదనకు జిహెచ్ఎంసి మొగ్గు చూపించింది. ఈ కారిడా ద్వారా పంజాగుట్ట పేపర్ నుంచి ఐటీ కాలర్ దిశగా వెళ్లే వాహనాలకు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం కల్పించాలి అనేది ప్రధాన ఉద్దేశం.ఇక ప్రాథమిక ప్రతిపాదన ప్రకారం ఎన్ ఎఫ్ సి ఎల్ జంక్షన్.. ముపాకం జ కాలేజీ ప్రాంతం.. జూబ్లీ చెక్పోస్ట్ అనే దిశలో ఎలివేటెడ్ మార్గం నిర్మించబోతున్నారు. ఇక ఇదే సమయంలో బంజర హిల్స్ రోడ్ నెంబర్ 1 వెళ్లే వాహనాల కోసం జలగం వెంగళరావు పార్క్ వైపు ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేసే ఆలోచన కూడా ఉంది.. గతంలో కేబీఆర్ చుట్టూ ఉన్న ప్రతి జంక్షన్లో ఒక ఫ్లైఓవర్ లేదా అండర్పాస్ అన్నట్టుగా ఉండేది. ఇప్పుడు జంక్షన్ల దగ్గర సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరించడం కంటే ప్రధాన ట్రాఫిక్ ను ఒక పొడవైన ఎలివేటెడ్ కారిడార్ పైకి ఎక్కించి సిగ్నల్ ని మొత్తం దాటించడం.. అనే దిశగా మారిపోయింది.ప్రస్తుతం వన్ వే విధానం బాగానే పనిచేస్తుంది. కానీ హైదరాబాద్ కి రోజురోజుకు పెరుగుతోంది. ఐ టీ కాలర్ వైపు వెళ్లే వాహనాల సంచి కూడా భారీగానే ఉంటుంది. కాబట్టి ఈరోజు వన్ మీతో ట్రాఫిక్ కంట్రోల్ అయిందని రేపటి అవసరాలను అదే పరిష్కరిస్తుందా అనేది చూడాలి.. అందుకే ప్రభుత్వం పూర్తిగా నిర్మాణాలను వదిలేయకుండా ప్రధాన ప్రభాహానికి ఉపయోగపడే ఒక భారీ ఎలివేటెడ్ కారిడార్ వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది.

# రెండు వద్దు..మూడు ముద్దు...

**హైదరాబాద్ :** దేశంలో ఇళ్ల కొనుగోలుదారుల ప్రాధాన్యతల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు 2బీహెచ్ కే ఇళ్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రజలు, ఇప్పుడు విశాలమైన 3బీహెచ్ కే ఇళ్ల వైపు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. ప్ర ముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ 'అనరాక్' నిర్వహించిన తాజా 'వినియోగదారుల సెంటిమెంట్ సర్వే – ఊ1 2026'లో ఈ ఆసక్తికర విషయం వెల్లడైంది. దేశవ్యాప్తంగా 14 ప్రధాన నగరాల్లో 8,320 మందిపై ఈ సర్వే నిర్వహించారు.సర్వే ప్రకారం, ఇల్లు కొనాలనుకుంటున్న వారిలో అత్యధికంగా 48% మంది 3బీహెచ కే ఫ్లాట్లకే తమ మొదటి ఓటు వేశారు. ఆ తర్వాత 38% మంది 2బీహెచ్ కే ఇళ్లను ఎంచుకున్నారు. కేవలం 3బీహెచ్ కే లే కాకుండా, 4బీహెచ్ కే లేదా అంతకంటే పెద్ద ఇళ్లపై ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య కూడా 2024 ప్రథమార్థంలో 3% ఉండగా, ఇప్పుడు 5 శాతానికి పెరగడం గమనార్హం.నగరాల వారీగా చూస్తే, అహ్మదాబాద్‌లో అత్యధికంగా 57% మంది 3బీహెచ్ కే ఇళ్లను కోరుకుంటుండగా, చెన్నై, ఢిల్లీ-ఎన్సీఆర్ లో 53% మంది, హైదరాబాద్‌లో 52% మంది పెద్ద ఇళ్లవైపే మొగ్గుచూపుతున్నారు. బెంగళూరు, కోల్‌కతాలలో 46% మంది ఉండగా, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో మాత్రం అత్యల్పంగా 39% మంది మాత్రమే 3 బీహెచ కేలను ఇష్టపడుతున్నారు.ఈ మార్పు కేవలం విస్తీర్ణంలోనే కాకుండా బడ్జెట్‌లోనూ కనిపిస్తోంది. కొనుగోలుదారులలో 34% మంది రూ.90 లక్షల నుంచి రూ.1.5 కోట్ల మధ్య ధర ఉండే ఇళ్లను ఎంచుకుంటున్నారు. మరో 27% మంది రూ.1.5 కోట్లకు పైబడిన ఇళ్లపై ఆసక్తి చూపడం విశేషం. రూ.45 లక్షలలోపు బడ్జెట్ ఇళ్లకు ఆదరణ గణనీయంగా తగ్గింది. సర్వేలో పాల్గొన్న వారిలో 68% మంది సొంత వాడకం కోసమే ఇల్లు కొంటున్నామని చెప్పగా, 32% మంది పెట్టుబడి కోసం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.ఆస్తుల ధరలు పెరుగుతున్నాయని 65% మంది ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ, కొనుగోలు ప్రణాళికల నుంచి ఎక్కువ మంది వెనక్కి తగ్గడం లేదు. 44% మంది ఎలాగైనా కొనాలని భావిస్తుండగా, 38% మంది కొద్దికాలం వాయిదా వేయొచ్చని తెలిపారు. ఈ మార్పులపై అనరాక్ గ్రూప్ ఛైర్మన్ అనూజ్ పురి మాట్లాడుతూ, "ధరలు పెరుగుతున్నప్పటికీ, కొనుగోలుదారు లు విశాలమైన, నాణ్యమైన జీవనశైలికి ప్రాధాన్యత ఇస్తు న్నారు. ప్రీమియం ఇళ్లపై ఆకాంక్ష కేవలం ధనవంతులకే పరిమితం కాదని, మధ్యతరగతిలోనూ ఈ ధోరణి బలపడు తోందని" వివరించారు. ఇప్పటికీ 60% మంది భారతీయులు స్టాక్స్, బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే రియల్ ఎస్టేట్‌నే అత్యుత్తమ పెట్టుబడిగా భావిస్తున్నట్లు ఈ సర్వే స్పష్టం చేసింది.

## దసరాకు ప్రత్యేక బస్సులు సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

నడపనున్నారు. హైదరాబాద్ జోన్ నుంచి 2,155 బస్సులు (మహబూబ్‌నగర్ 645, మెదక్ 255, నల్గొండ 815, రంగారెడ్డి 440), గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1,312 ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయి. అక్టోబర్ 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని అంచనా వేస్తుండగా, తిరుగు ప్రయాణాల కోసం అక్టోబర్ 25, 26 తేదీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ఒక నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కాలనీలు, టౌన్‌షిప్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, హాస్టళ్లు, కళాశాలల నుంచి కనీసం 30 మంది ప్రయాణికులు ఒక బృందంగా ఏర్పడి ముందస్తుగా బుక్ చేసుకుంటే, వారి వద్దకే బస్సును పంపి పికప్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ ప్రత్యేక బస్సు సర్వీసులకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టికెట్ ధరలను సవరించినట్లు టీజీఎస్ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పందల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధరలు పెంచారు. ప్రత్యేక బస్సుల్లో ఒకటిన్నర శాతం టికెట్ ధరలను సవరించించినట్లు యాజమాన్యం ప్రకటించింది. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం యధావిధిగా అమలు చేస్తున్నామని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని యాజమాన్యం సూచించింది.

## సీఈసీ రాజీనామా చేసే వరకు పోరాడతాం

-మొదటిపేజీ తరువాయి

కూర్చోం. కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ఇండియా కూటమి నేతలంతా రోడ్ల మీదకు వస్తారు. అందుకే మేం డిమాండ్ చేస్తున్నాం, జ్ఞానేశ్‌కుమార్‌తో నరేంద్ర మోదీ రాజీనామా చేయించాలి" సర్?ను తక్షణమే నిలిపివేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోందని, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ ఓట్ల టార్గెట్?గా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేశ్?కుమార్ రాజీనామా చేసే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐని వాడేవారని, ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారని సీఎం విమర్శించారు.

### రాహుల్‌గాంధీకి మద్దతుగా జగ్గారెడ్డి దీక్ష

రాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది

-మొదటిపేజీ తరువాయి

పెనుభారం మోపిందని గణాంకాలతో సహా వివరించారు. +9 బొగ్గు లేకుండానే సింగరేణితో ఒప్పందం ఎలా చేసుకున్నారని ప్రశ్నించారు.

యాదాద్రికి సింగరేణి నుంచి 1.7 మెట్రిక్ టన్నుల బొగ్గు సరఫరాకు ఒప్పందం చేసుకున్నారు, కానీ సప్లయ్ మాత్రం జరగలేదని భట్టి తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు 2015 ఫిబ్రవరి 2వ తేదీన ఎల్‌వోఐ ఇచ్చారు. పవర్ ప్లాంట్‌కు స్థలం, డీపీఆర్‌తో పాటు కోల్ అలోకేషన్ కీలకం అయింది. బొగ్గు సరఫరా లేకుండా థర్మల్ పవర్ ప్లాంట్ ఎలా నిర్మిస్తారని భట్టి ప్రశ్నించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ వ్యవహారంపై వివరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు ఇస్తామని భట్టి తెలిపారు. ?రాష్ట్ర ప్రజలను గందరగోళ పరిచే అహేతుక ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని భట్టి పేర్కొన్నారు.

### 20వేల మెగావాట్లకు చేరిన డిమాండ్

రోజువారీ విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో 19,892 మెగావాట్లకు చేరుకుందని భట్టి వెల్లడించారు. దాదాపు 20 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని మంత్రి భట్టి పేర్కొన్నారు. కర్ణాటక కంటే తెలంగాణలోనే అధిక విద్యుత్ డిమాండ్ ఉందని స్పష్టం చేశారు. రోజువారీ డిమాండ్ కర్ణాటకలో 15 వేలు, ఏపీలో సుమారు 13 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉన్నా కోతలు లేకుండా కరెంటు సరఫరా చేస్తున్నట్టు భట్టి తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులతో కొందామన్నా విద్యుత్ దొరకనప్పటికీ ప్రజా అవసరాల దృష్ట్యా నిరంతర సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. 19,892 మెగావాట్లకు చేరిన పీక్ పవర్ డిమాండ్. రాష్ట్ర చరిత్రలోనే ఇదే అత్యధిక విద్యుత్ డిమాండ్. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. డిస్కమ్‌లు, ట్రాన్స్‌కో, జెన్‌కోను ప్రైవేటీకరించే ఆలోచనే లేదు. విద్యుత్ సంస్థలను లిస్టెడ్ కంపెనీలుగా మార్చే ప్రతిపాదన లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ సంస్థలను బలోపేతం చేస్తుంది. భారీగా విద్యుత్ డిమాండ్ పెరిగినా నిరంతర విద్యుత్ అందిస్తున్నాం. జెన్‌కో, డిస్కంలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నామని ఆరోపిస్తున్నారు. పదేళ్లు మంత్రిగా ఉన్న హరీశ్‌రావు అలా మాట్లాడడం సరికాదు. యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది?"

### తప్పుడు ప్రచారం మానుకోవాలని సూచన

బాధ్యత గల ప్రతిపక్ష నేతలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రానికి నష్టం కలిగించొద్దని ఆయన అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌పై కూడా తప్పుడు ప్రచారం మానుకోవాలని సూచించారు. బొగ్గు సరఫరా లేకుండా థర్మల్ పవర్ ప్లాంట్ ఎలా నిర్మిస్తామని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఒక పవర్ ప్లాంట్ పెట్టేముందు అవసరమైన కోల్ చూసుకుని పెడతారన్నారు. సింగరేణి నుంచి గ్రేడ్ 9 కోల్ సప్లయ్ చేస్తామని తెలిపారు. ఇంత చేసిన విద్యుత్? సిబ్బందిని అభినందించకుండా విమర్శలు చేస్తున్నారని మాట్లాడారు.

## కొత్త ల్యాండ్ పూలింగ్‌తో అభివృద్ధి చేసిన ప్లాట్లు

**హైదరాబాద్ :** భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు భూసేకరణ ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. భూములు తీసుకుని డబ్బులు చెల్లించే విధానానికి బదులుగా.. భూయజమానులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా కొత్త ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకురానున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం మూసీ ప్రక్షాళన, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ పరిధిలోని కొన్ని ప్రాజెక్టుల్లో ఈ విధానం అమలవుతోంది. అక్కడ మంచి ఫలితాలు వస్తే రాష్ట్రంలోని సాగునీరు, రహదారులు, భవనాలు సహా వివిధ శాఖల ప్రాజెక్టులకు దీనిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇందుకోసం తెలంగాణ సమగ్ర ప్రాంత అభివృద్ధి, ప్రణాళిక బిల్లు-2026ను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ విధానం అమల్లోకి వస్తే హెచ్ఎండీఏ, పట్టణాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్లు సహా ప్రభుత్వం గుర్తించే ఇతర సంస్థలు ల్యాండ్ పూలింగ్ చేపడతాయి.రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, ప్రతిపాదిత బుల్లెట్ రైలు టెర్మినల్ వంటి ప్రాజెక్టులకు వేల ఎకరాలు అవసరం. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో భూముల అవసరం ఎక్కువగా ఉంది. దీంతో ప్రభుత్వం ఈ విధానంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.ఈ పథకంలో పట్టా భూముల యజమానులతో పాటు అసైన్డ్ భూములు, సీలింగ్ మిగులు భూములు, భూదాన్ భూములు, కొన్ని ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు కూడా ప్రయోజనం కల్పించనున్నారు. అయితే తిరిగి ఇచ్చే భూమి విస్తీర్ణం, భూమి హక్కు ప్రాంతాన్ని బట్టి మారుతుంది.ఈ విధానంలో రెండు మార్గాలను ప్రతిపాదించారు. యజమానులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పూలింగ్ కోరితే దాన్ని 'కన్సెంట్ బేస్డ్ ల్యాండ్ పూలింగ్'గా పరిగణిస్తారు. రింగ్ రోడ్లు, పారిశ్రామిక కారిడార్లు, కొత్త పట్టణాల వంటి కీలక ప్రాంతాల్లో ప్రభుత్వం స్వయంగా చేపట్టే పూలింగ్‌ను 'గైడెడ్ ల్యాండ్ పూలింగ్'గా పేర్కొన్నారు.మూసీ ప్రాజెక్టు, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ ప్రాజెక్టులకు ఇప్పటికే ప్రభుత్వం జీవో 240, జీవో 243 జారీ చేసింది. వీటి ప్రకారం పట్టా భూములకు ఎకరానికి గరిష్ఠంగా 1,400 చదరపు గజాలు లేదా అభివృద్ధి చేసిన భూమిలో 50 శాతం వాటా.. ఏది తక్కువైతే అది లభిస్తుంది. సరస్సులు, నదుల బఫర్ ప్రాంతాల్లో ఎకరానికి 800 చదరపు గజాలు, ఎఫ్‌టీఎల్ ప్రాంతాల్లో 400 చదరపు గజాల వరకు ఇవ్వనున్నారు.భూసేకరణ చట్టాన్ని పక్కన పెట్టేందుకే ఈ విధానం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు నోటీసులు, అభ్యంతరాలకు అవకాశం, పరిహారం, పునరావాసం వంటి నిబంధనలు కొనసాగుతాయని చెబుతున్నారు.

## రోడ్డు విస్తరణ పనులలో చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించాలి గదులు నిర్మాణం చేసి షటర్లు ఏర్పాటు చేయాలి.



సి. కే న్యూస్ ప్రతిననిది ఖమ్మం : చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లు జారీ చేసి రక్షణ కల్పించాలి.సీపీఎం జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు ఎర్రుపాలెం నాలుగు రోడ్ల విస్తరణ పనుల అభివృద్ధికి మేము వ్యతిరేకులం కాదని,దశాబ్దా కాలం నుండి రోడ్డు పక్కన పండ్లు, పూల కోట్లు,టిఫిన్ సెంటర్లు ,టీ కొట్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కూరగాయల, బడ్డీలు తోపుడు బల్లాలపై పలు వ్యాపారలు చేసే కార్మికులు రోడ్డు పక్కన వ్యాపారాలు చేస్తూ జీవనం కొన సాగిస్తున్నారన్నారు. రోడ్డు వెడల్పుకు అధికారులు మార్కింగ్ ఇచ్చి షాపులు తొలగించాలని ఒత్తిడి చేస్తున్నారని వీటిని తొలగించి మేము ఎక్కడ వ్యాపారాలు చేసుకోవాలో తెలియక ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వీధి చిరు వ్యాపారులకు చట్టప్రకారం గుర్తించి గుర్తింపు కార్డులు సర్టిఫికెట్లు అందించి రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

రోడ్డు వెడల్పు పనులు చేపట్టకముందే మండల కేంద్రశీ ప్రధాన రింగ్ సెంటర్ ( చౌరస్తాలో) వ్యాపారుల కోసం స్థలం కేటాయించి షటర్లు నిర్మించి వ్యాపారుల కార్మికుల జీవనోపాధికి భంగం కలగకుండా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దూదిగం బసవయ్య,దివ్వెల వీరాంజనేయులు, నక్కా పుల్లారావు చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలి...

వనపర్తి జిల్లా వైద్యాధికారి డా.భాస్కర్



పెబ్బేరు అక్టోబర్07 (సి కే న్యూస్)ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని వనపర్తి జిల్లా వైద్యాధికారి డా.భాస్కర్ చెప్పారు.బుధవారం ఆయన పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జనరల్ ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు.వైద్యశాలలో ఉన్న గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా, రాకుండా ప్రతి మంగళ వారం, శుక్రవారాల్లో అందరూ డ్రై డే కార్యక్రమం నిర్వహించాలనీ వైద్య సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో వైద్యాధికారిణి డా.నదియా సదత్, పల్లె దవాఖాన డాక్టర్ వినీల,హెచ్ఐవో నర్సింగ్ రావు,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,ఫార్మసిస్ట్ కుమారి,స్టాఫ్ నర్సు లక్ష్మి,డీఈవో రాజేష్ గౌడ్,ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఇక్రిశాట్ సంస్థ.



సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.జి పి ఎస్. ఒడ్డుగూడెం పాఠశాలను హైదరాబాదు నుండి వచ్చిన ఇక్రిశాట్ సంస్థ వారు.ఐటీడీఏ జి సి డి ఓ. బృందం జిపిఎస్ ఒడ్డుగూడెం పాఠశాలను సందర్శించి స్కూల్లో కావలసిన మౌలిక సదుపాయాలు ఎం డి ఎం పిల్లలకు కావలసిన పౌష్టికాహారం. కావలసిన వస్తువులు వాటి అవసరాలు ఉపయోగాల గురించి పూర్తిగా వివరించారు.పిల్లల తల్లిదండ్రుల నుంచి ఉపాధ్యాయుల నుంచి పిల్లల నుంచి పూర్తి సమాచారం కోసం సుమారు రెండు గంటల పాటు అన్ని విషయాలపై చర్చించడం సమగ్ర సమాచారం తీసుకోవడం జరిగినది దీని కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చింత కళ్యాణ్ పంచాయతి సెక్రటరీ సంజీవరావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాల్సిందే

- ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించండి
- బోథ్ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ కి వినతిపత్రం అందించిన కాంగ్రెస్ నేతలు



సి. కే న్యూస్ ప్రతిననిది దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై, ఎస్ఐఆర్ పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నా నేపథ్యంలో బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితాసవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని బోథ్ నియోజకవర్గ ఎన్నికల అధికారికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలు సలహాలు సూచనలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు

ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ సమన్వయకర్త పసుల చంటి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న నోటీసులను తక్షణమే అందించాలని, 18 సంవత్సరాల నిండిన వయోజనుల నూతన ఓటు హక్కు కల్పించడం కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఓటరు తొలగింపు ప్రక్రియలో ఫామ్-7 ద్వారాగుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బి ఎల్ ఏ సమక్షంలో చనిపోయిన వారి ఓట్లు తొలగించాలని సూచించారు, మ్యాపింగ్ కానీ, అందుబాటులో లేని ఓటర్లకు అన్ని రాజకీయ పార్టీల బిఎల్ఎ ల సహాయంతో గడపగడపకు తిరిగి నోటీసులు అందించాలని తెలిపారు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా, అ ప్రజాస్వామ్యంగా తీసుకువచ్చిన నూతన ఎన్నికల సంస్కరణలను రద్దు చేయాలని, ఎస్ ఐ ఆర్ ద్వారా తొలగించిన 13 కోట్ల ఓటర్లను తిరిగి జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని, ఫారం నెంబర్ 6 పాత పద్ధతిలోనే తీసుకోవాలని, డిమాండ్ చేశారు

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘం యొక్క స్వయం ప్రతిపత్తిని కాపాడటానికి చర్యలు తీసుకొని, జ్ఞానేష్ కుమార్ సుప్రీం కోర్ట్ ద్వారా విచారణ ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, తలమడుగు మండల అధ్యక్షుడు కస్తాల ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డ్ మెంబర్ షేక్ షాకిర్ పాల్గొన్నారు

# పోషణతోనే ఆరోగ్యవంతమైన సమాజం



చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్

సూర్యాపేట (సి కే న్యూస్) : జిల్లా సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బ్లాంకెట్ హాల్లో తొమ్మిదో పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కుటుంబంలో పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సిడిపిఓ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్లు జహీర్, తాహెర్, అంజలి, వీరమ్మ, నాగమ్మ, కళావతి, జ్యోతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక అవస్థలు పడుతున్న మహిళలు,

సెప్టెంబర్ 27 సీ కే న్యూస్ చేగుంట: అంతర్జాతీయ స్థాయిలో మన దేశానికి గొప్ప గౌరవం ఉంది. అయితే పరిశుభ్రత విషయంలో మాత్రం ఆశించిన మార్పు మాత్రం రావడం లేదు. ప్రభుత్వాలు మారిన స్వచ్ఛ భారత్ వంటి భారీ కార్యక్రమాలు చేపడుతున్నా. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం చాలా దారుణంగా ఉన్నాయి.

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో బాత్రూమ్ (సులబ్ కాంప్లెక్స్) లేక అవస్థలు పడుతున్న,మహిళలు,పురుషులు,చేగుంట మండల జనాభా 53118,ఉండగా పట్టణ జనాభా 10747,ఉంది, ఇందులో మహిళలు 4875,ఉన్నారు, కానీ మండలకేంద్రంలో ఒకటి కూడా సౌచాలయం(వాష్ రూమ్) లేకపోవడం గమనార్ధం,మండల కేంద్రానికి మండలంలోని ప్రజలు ప్రతిరోజు పని నిమిత్తం వేల సంఖ్యలో చేగుంట కు వస్తు పోతుంటారు, వాష్ రూమ్ కి వెళ్లాలంటే సుమారు 500 మీటర్ల దూరంలో ఉన్న బస్టాండ్ తప్పఎక్కడ జాడలేదు, చేగుంట పట్టణ కేంద్రంలో శుక్రవారం నాడు సంత ఆరోజు అయితే మహిళలు యువతులు పడుతున్న కష్టం చెప్పలేని వర్ణనాతీర్థం , గ్రామ పంచాయతీకి లక్షల్లో ఆదాయం ఉన్న వాష్ రూమ్స్ లేకపోవడం బాధాకరం.

**చేగుంటకు వచ్చే ప్రజల కష్టాలు చెప్పలేనివి,**

మెదక్ జిల్లాలో ప్రధాన పట్టణమైన చేగుంట మండలానికి,అన్నినలుమూలల గ్రామాలనుండి నిత్యం వేలాది మంది ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేట్ పనుల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. కానీ వారికి ఒకటి కూడా పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడం బాధాకరం,ముఖ్యంగా బయట





గ్రామల నుంచి వచ్చే ప్రయాణికుల పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. చేగుంట పట్టణంలో చిన్న వ్యాపారం చేసుకునే వారు,స్కూలుకు వెళ్లే పిల్లలు, మహిళా పోలీసులు, జర్నలిస్టులు ప్రతిరోజూ నరకం చూస్తున్నారంటే వారి పరిస్థితి గురించి అర్థం చేసుకోవచ్చు. మహిళలకు బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన గదులు లేక గంటల తరబడి ఉండాల్సి వస్తుంది, దీని వల్ల వారి ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి నెలకొంటుంది,

**ప్రతి రోజు మహిళల ఇబ్బందులు వర్ణనాతీతం,**

మహిళలు పడే ఇబ్బందులు అయితే వర్ణనాతీతం. రద్దీగా ఉండే బస్టాండ్, గాంధీచౌరస్తా, మెదక్ రోడ్డు, మక్కారాజ్ పేట్ సమీపంలో అత్యవసరంగా టాయిలెట్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం ప్రచారాలకే పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తేనే స్వచ్ఛ భారత్, స్వచ్ఛ చేగుంట గా లక్ష్యం నెరవేరుతుంది ఇది ప్రజల డిమాండ్,

## రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోవాలి

- సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శశీబి రెడ్డి పరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ వీరం రెడ్డిలక్ష్మి



గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు ఇచ్చి రైతులను పంట పొలాలను కాపాడుకోవాలని సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శశీబి రెడ్డి అన్నారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రైతులకు సకాలంలో విద్యుత్ రాక పంట పొలాలు ఎండుతున్నాయని తక్షణమే రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చి పంట పొలాలను కాపాడుకోవాలని వ్యవసాయ పొలాలు పొట్ట దశలో ఉన్నాయని ఈ దశలో నీరు పంట పొలాలకు ఎక్కువ అవసరమని కరెంటు సక్రమంగా రాక పొట్ట దశలో పొలాలు వెండే పరిస్థితిలో వచ్చిందని తక్షణమే రైతులకు సకాలంలో కరెంట్ ఇచ్చి ఆదుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం

మోదీ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం

సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 7:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంఘం గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్వాడీ సిబ్బందిని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహ ముదిరాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంద నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పేదలు, మహిళలు, రైతులు, యువత సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. సమాజ నిర్మాణంలో అంగన్వాడీ కార్యకర్తల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ సిబ్బందిని సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశసేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పద్మ లాలయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు మోదిమోని రాధిక, వీరేశం ముదిరాజ్, గంగాపురం రాజేశ్వరి, రవి గౌడ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం భాస్కర్ గౌడ్, దుబ్బపోశయ్య, బూత్ అధ్యక్షులు చెక్క ఇస్తారి ముదిరాజ్, గంగాపురం లాలన్ గౌడ్, మహిళా మోర్చా కార్యకర్త మంద పద్మ, కార్యకర్తలు లింగస్వామి, సత్తిరెడ్డి, కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం

**మోదీ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం**

సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 7:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంఘం గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్వాడీ సిబ్బందిని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహ ముదిరాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంద నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పేదలు, మహిళలు, రైతులు, యువత సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. సమాజ నిర్మాణంలో అంగన్వాడీ కార్యకర్తల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ సిబ్బందిని సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశసేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పద్మ లాలయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు మోదిమోని రాధిక, వీరేశం ముదిరాజ్, గంగాపురం రాజేశ్వరి, రవి గౌడ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం భాస్కర్ గౌడ్, దుబ్బపోశయ్య, బూత్ అధ్యక్షులు చెక్క ఇస్తారి ముదిరాజ్, గంగాపురం లాలన్ గౌడ్, మహిళా మోర్చా కార్యకర్త మంద పద్మ, కార్యకర్తలు లింగస్వామి, సత్తిరెడ్డి, కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# మధిర పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పర్యటన



- మధిర లో 20వ వార్డులో ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలపై ఆరా
- క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

**మధిర అక్టోబర్ 7(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సామినేని సుజాత బుధవారం విస్తృతంగా పర్యటించారు. వార్డులోని వివిధ ప్రాంతాలను సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడి, స్థానికంగా నెలకొన్న సమస్యలు మరియు అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్ల నిర్వహణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని చైర్‌పర్సన్ ఆదేశించారు. సమస్యలు గుర్తించిన వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ కె. శామ్యూల్ పాల్ 20వ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు విజయ కుమారి మున్సిపల్ వివిధ శాఖల సిబ్బంది, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులలో చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించాలి,

- గదులు నిర్మాణం చేసి షటర్లు ఏర్పాటు చేయాలి,
- చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లు జారీ చేసి రక్షణ కల్పించాలి.
- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు,



**మధిర అక్టోబర్ 7(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర నియోజకవర్గంలో ఎర్రుపాలెం నాలుగు రోడ్ల విస్తరణ పనుల అభివృద్ధికి మేము వ్యతిరేకులం కాదని,
దశాబ్దా కాలం నుండి రోడ్డు పక్కన పండ్లు, పూల కోట్లు,టిఫిన్ సెంటర్లు ,టీ కొట్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కూరగాయల, బడ్డీలు తోపుడు బల్లాలపై పలు వ్యాపారలు చేసే కార్మికులు రోడ్డు పక్కన వ్యాపారాలు చేస్తూ జీవనం కొన సాగిస్తున్నారన్నారు.
రోడ్డు వెడల్పుకు అధికారులు మార్కింగ్ ఇచ్చి షాపులు తొలగించాలని ఒత్తిడి చేస్తున్నారని వీటిని తొలగించి మేము ఎక్కడ వ్యాపారాలు చేసుకోవాలో తెలియక ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వీధి చిరు వ్యాపారులకు చట్టప్రకారం గుర్తించి, గుర్తింపు కార్డులు సర్టిఫికెట్లు అందించి రక్షణ కల్పించాలని వేడుకున్నారు.
రోడ్డు వెడల్పు పనులు చేపట్టకముందే
మండల కేంద్రశీ ప్రధాన రింగ్ సెంటర్ ( చౌరస్తాలో) వ్యాపారుల కోసం
స్థలం కేటాయించి షటర్లు నిర్మించి వ్యాపారుల,కార్మికుల జీవనోపాధికి భంగం కలగకుండా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దూదిగం బసవయ్య,దివ్వెల వీరాంజనేయులు, నక్కా పుల్లారావు చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## మధిర పురపాలక సంఘంలో లో రెండో రోజూ ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల క్షేత్రస్థాయి సర్వే -- గెజిటెడ్ అధికారుల పర్యవేక్షణ



**మధిర అక్టోబర్ 7(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి చేపట్టిన క్షేత్రస్థాయి సమగ్ర సర్వే కార్యక్రమం రెండో రోజైన నేడు కూడా ముమ్మరంగా కొనసాగుతోంది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నియమితులైన గెజిటెడ్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో మున్సిపల్ ప్రత్యేక బృందాలు వార్డుల వారీగా పర్యటిస్తూ క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయి.
ఈ సర్వేలో భాగంగా అధికారులు, సిబ్బంది లబ్ధిదారుల నివాసాలకు నేరుగా వెళ్లి దరఖాస్తుదారుల వివరాలు, ఇళ్ల స్థలాల స్థితిగతులు, ఆధార్ మరియు ఇతర ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తు వివరాలను నమోదు చేస్తున్నారు.
వార్డుల్లో పరిశీలనకు వస్తున్న సర్వే బృందాలకు లబ్ధిదారులు పూర్తి వివరాలు మరియు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలని అధికారులు కోరారు.
కమిషనర్
మధిర మున్సిపాలిటి

## పట్టభద్రులందరూ ఓటును చేర్పించుకోవాలని పిలుపునిచ్చిన మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**మధిర అక్టోబర్ 7(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకు నిరుద్యోగులకు ఉద్యోగస్తులకు ఇచ్చిన ఏ హామీని కూడా అమలు చేయకుండా అందర్నీ మోసం చేశారని కావున ప్రతి గ్రామంలో పట్టణంలో ఉన్న పట్టభద్రుల ఓట్లను నమోదు చేసే విధంగా ఈరోజు బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మాజీ పట్టణ అధ్యక్షులు పల్ల బోతూ వెంకటేశ్వరరావు మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మాజీ మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ చావా వేణుబాబు సర్పంచ్ కంచం గోపి కౌన్సిలర్ వైవిఅప్పారావు ఉమామహేశ్వర్ రెడ్డి ఆళ్ల నాగబాబు వంకాయలపాటి నాగేశ్వరరావు భువనగిరి నారాయణ వేల్పుల శివ ముత్తవరపు ప్యారి పరిష శ్రీనివాసరావు చీదిరాళ్ల రాంబాబు పల్లపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గోన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు.



**సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్యకర్తలకు గౌరవ ఎమ్మెల్యే కనకయ్య దిశా నిర్దేశం.కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన మన నాయకుడు స్వర్గీయ రాంరెడ్డి వెంకట రెడ్డి ,దామన్న కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు.ఎమ్మెల్యే కనకయ్య .ఆది నుండి అంతం వరకు కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకున్న కుటుంబానికి కాంగ్రెస్ శ్రేణులంతా అండగా నిలబడి సర్వోత్తమ్ రెడ్డి ని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించాలి అని కోరారు.కాంగ్రెస్ కార్యకర్తలు ఇల్లందు మండలంలో ప్రతి గ్రామంలో గ్రాడ్యుయేట్ పూర్తయిన యువత వద్దకు వెళ్లాలి వారి ఓటు హక్కును నమోదు చేయించాలి గతంలో ఓటు వేసిన వారిని మరల రెన్యువల్ చేసుకోవాలని గుర్తు చేయాలి కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి అర్హుడైన పేదవాడికి ప్రతి కుటుంబానికి సన్నబియ్యం,స్మార్ట్ రేషన్ కార్డు,ఉచిత విద్యుత్, ఉచిత బస్సు,స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇల్లు వంటి అన్ని పథకాలను ఉచితంగానే ఇస్తుంది.యువతకి ప్రజా ప్రభుత్వ ఏర్పడిన తర్వాత 70 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే సొంతం.త్వరలో మరలా ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం కొన్నిటికి నోటిఫికేషన్లు ఇచ్చాం.త్వరలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయబోతున్నాం.గత బిఆర్ఎస్ పది ఏళ్ళ పాలన,బిజెపి గత 15 ఏళ్ల పాలనలో ప్రజలకు ఉచితంగా ఇచ్చింది ఏమీ లేదు ,సంక్షేమ అభివృద్ధి లేదు అన్నారు.ఈరోజు నుండి ఇల్లందు మండలంలో ప్రతి గ్రామంలో కార్యకర్తలు అందరూ గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన యువత వద్దకు వెళ్లాలి,వారికి ఓటు హక్కు నమోదు చేయించాలి, గతంలో ఓటు వేసిన వారివి రెన్యూవల్ చేయించాలి,మన క్యాంప్ కార్యాలయంలో ఉచితంగానే గ్రాడ్యుయేట్ పూర్తయిన యువత అందరికి కూడా ఓట్లు నమోదు చేస్తాం.సర్వోత్తమ్ రెడ్డి నీ గెలిపించుకోవడం మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉంది అని అన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 7:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా సేవా సంకల్ప కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, ఆయాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.
కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని నాయకులు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన చింతకాని సర్పంచ్

**చింతకాని గ్రామ సమస్యలపై కలెక్టర్ శ్రీ దివాకర్ టీ ఎస్ కు వినతి పత్రం అందించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని లో 108 అంబులెన్స్ సౌకర్యం లేక రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు మరియు ఇటీవలే మండలంలో అనేక మంది పాము కాటుకు గురైనారు,ప్రొద్దుటూరు గ్రామం లో ఒక రైతు పాము కాటుకు గురై మరణించడం జరిగింది. మరియు గర్భిణీ స్త్రీలు వైద్య నిమిత్తం మండల వైద్యశాల గాని మరియు మండల వైద్యశాల నుండి ఖమ్మం వైద్యశాలకు తరలించడానికి అంబులెన్స్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారుఅని 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని మరియు ప్రస్తుతం ఉన్న మండల వైద్య ఆరోగ్య కేంద్రాన్ని 30



పడకల ఆసుపత్రిగా మార్చాలని వినతి పత్రం అందిచడం జరిగింది.

## వికసిత్ భారత్ సంకల్ప సభ-- సేవా జ్యోతి యాత్రలో బీజేపీ శ్రేణుల సందడి




**సికె. న్యూస్ ప్రతినిధి అదిలాబాద్:** వికసిత్ భారత్ సంకల్ప సభ--సేవా జ్యోతి యాత్రలో భాగంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ౹ఖ భవన్‌లో సమావేశం, అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేష్ ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప కార్యక్రమాలు ప్రజల్లో సేవాభావాన్ని, దేశాభివృద్ధి పట్ల సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, ఆత్మనిర్భరత వైపు ముందుకు సాగుతోందని బ్రహ్మానంద్ పేర్కొన్నారు. సేవా సంకల్పాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. అనంతరం ౹ఖ భవన్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ నగరంలో ఉత్సాహంగా సాగింది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా సంకల్పం--వికసిత భారత్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

## మహిళల రాజకీయ భాగస్వామ్యానికి పురుషుల మద్దతు అవసరం

- లింగ సమానత్వంపై పురుషులకు అవగాహన కార్యక్రమం
- డబల్యూఈ ఎల్ఈఏడి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో అవగాహన సదస్సు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : ప్రొద్దుటూరు గ్రామంలోని మహిళలు స్థానిక రాజకీయాల్లో సమర్థవంతంగా పాల్గొనేందుకు పురుషుల సహకారం, కుటుంబ మద్దతు, సమాజంలో సానుకూల దృక్పథం ఎంతో అవసరమని వక్తలు పేర్కొన్నారు. డబల్యూఈ ఎల్ఈఏడి కార్యక్రమంలో భాగంగా లింగ సమానత్వం, లింగ సున్నితత్వం, స్థానిక రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యానికి పురుషుల మద్దతు అనే అంశాలపై పురుషుల అవగాహన కార్యక్రమాన్ని ప్రుద్దుతూరు గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మొగిలి కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలు స్థానిక పాలనలో చురుకుగా పాల్గొనేందుకు పురుషులు కుటుంబ సభ్యులుగా, సమాజ సభ్యులుగా అవసరమైన సహకారం అందించాలని సూచించారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా గ్రామ పాలన మరింత భాగస్వామ్యంగా, సమర్థవంతంగా కొనసాగుతుందని తెలిపారు.గ్రామ కార్యదర్శి రజియా బేగం మాట్లాడుతూ లింగ సమానత్వం అనేది మహిళలకు మాత్రమే సంబంధించిన అంశం కాదని, పురుషులు కూడా సమాన బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.
మహిళలు సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఇతర స్థానిక సంస్థల పదవుల్లోకి వచ్చినప్పుడు వారి నిర్ణయాలను గౌరవించి, విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు పురుషులు సహకరించాలని కోరారు.మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరిగితే కుటుంబం, సమాజం, గ్రామ అభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని వివరించారు. మహిళలకు నిర్ణయాధికారంలో సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చన్నారు.కార్యక్రమంలో మాస్ డైరెక్టర్ లక్ష్మీకాంతమ్మ, డబల్యూఈ ఎల్ఈఏడి టీజీ ఫీల్డ్ కోఆర్డినేటర్ శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారికి లింగ సమానత్వం, మహిళల రాజకీయ భాగస్వామ్యం, మహిళలకు పురుషుల మద్దతు అవసరంపై అవగాహన కల్పించారు.మహిళలు స్థానిక రాజకీయాల్లో సమర్థవంతంగా రాణించేందుకు పురుషుల సహకారం, కుటుంబ మద్దతు, సమాజంలో సానుకూల దృక్పథం అవసరమనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

## నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష,

- జరిమానా 20,000 వేలు,
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**అక్టోబర్ 07 సీ కే న్యూస్ చేగుంట (చిన్న శంకరంపేట)** మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడు నీలం కుమార్ (30)కు ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు.
శంకరంపేట ఆర్ పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన 16 ఏళ్ల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిని నిందితుడు ప్రేమిస్తున్నానని, ఎలాగైనా పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అనంతరం బాలికను సంగారెడ్డిలోని తన స్నేహితుడి గదికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత నంది కందికి తీసుకెళ్లి అక్కడ ఇంటి యజమానికి తాము భార్యాభర్తలమని చెప్పి గదిని అద్దెకు తీసుకున్నారు.పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను, ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడు నీలం కుమార్‌కు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలిక అంగీకారం చట్టపరమైన సమ్మతి కాదని, ప్రేమ, పెళ్లి పేరుతో మైనర్లను మాయమాటలతో నమ్మించి లైంగిక దాడులకు పాల్పడే వారిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తప్పవన్నారు. తల్లిదండ్రులు పిల్లల స్నేహాలు, కదలికలు, ఆన్‌లైన్ పరిచయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి సమస్యలను తెలుసుకోవాలని, అనుమానాస్పద పరిణామాలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. బాలికలు, మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కేసులో కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణగౌడ్, సీడీఓ శ్రీధర్‌గౌడ్, లీగల్ అడ్వైజర్ శ్వేత సహకరించారు.నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ అభినందించారు.

## కీర్తిశేషులు గోపగోని లక్ష్మమ్మ దశదిన కర్మలో పాల్గొన్న నాయకులు అభిమానులు.



సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 7. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న లింగరాజు పల్లి గ్రామంలో ఈరోజు మండల నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొని కీర్తిశేషులు గోపగోని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమంలో లింగరాజు పెల్లి సర్పంచ్ బొడిగ లింగస్వామి మాజీ సర్పంచ్ బొడ్డు పెల్లి ఉమా కృష్ణ ఎక్స్ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఎక్స్ ఎంపిటీసీ రమేష్ ఎక్స్ సర్పంచ్ కాసుల కృష్ణ కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామంలో బిసి కాలనీలో కొత్తగా మంచినీటి కుళాయిని ఏర్పాటుచేసిన సర్పంచ్ మొగిలి. కృష్ణయ్య



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో బీసీ కాలనీ వాసుల మంచినీటి ఇబ్బందులను తీర్చేందుకు బీసీ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిని ప్రారంభిస్తున్న ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా

ఉప సర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య వార్డ్ మెంబర్ శ్రీమతి తూములూరి పద్మావతి గారు గ్రామ పెద్దలు శ్రీ తూములూరి సత్యం గ్రామపంచాయతీ సిబ్బంది బీసీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి,

- ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ డిజిటల్ అరెస్ట్ మోసాలపై ఉద్యోగులకు అవగాహన,
- మహిళల భద్రత రోడ్డు భద్రతపై సూచనలు 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలి,
- కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి,



షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సీ కే న్యూస్ ప్రతినిధి,అక్టోబర్ 7:సైబర్ నేరాలు మహిళల భద్రత, రోడ్డు భద్రతపై ఉద్యోగుల్లో అవగాహన కల్పించేందుకు కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్తూరులోని నాట్కో ఫార్మా కంపెనీలో సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 300 నుంచి 350 మంది ఉద్యోగులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కోతూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ బి నాగార్జున రెడ్డి,ఎస్ఐ సత్యశీల రెడ్డి ఉద్యోగులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు

ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాలు ఉద్యోగాలు ఇప్పిస్తామని చేసే మోసాలు ఆన్‌లైన్ మోసాలు తదితర సైబర్ నేరాలపై ఉద్యోగులకు వివరించారు గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు ఓ టీ పీలు, పాస్‌వర్డ్‌లు వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని సూచించారు సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు వేగంగా ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన మొత్తాన్ని నిలిపివేసే అవకాశాలు ఉంటాయని వివరించారు

మహిళల భద్రత అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల రక్షణ కోసం పోలీసుల ద్వారా అందుబాటులో ఉన్న సేవల గురించి వివరించారు మహిళలు ఏదైనా ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు కార్యక్రమంలోఎస్ ఐ సత్యశీల రెడ్డి,ఏ ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖలో 49 పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో మొత్తం 49 పోస్టులను కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ 49 పోస్టుల్లో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద 36,ఆయుష్ కింద 08,జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్‌టీఈపీ) కింద 05 పోస్టులు ఉన్నాయని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైట్ స్త్రుఝుఽఝుశ్రీ.వశ్రీఝుఅస్త్రుఝు.స్త్రశీజ.ఱఅ నుండి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను 08-10-2026 నుండి 13-10-2026 సాయంత్రం 5:00 గంటల వరకు సమర్పించాలని సూచించారు.పోస్టుల వారీగా ఖాళీలు, విద్యార్హతలు,వయోపరిమితి, ఎంపిక విధానం,దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## పేరూరు గ్రామపంచాయతీ లో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

### సమాచార హక్కు వికాస సమితి ములుగు జిల్లా ఇంచార్జి సర్వేశ్వరరావు



సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి : షేక్ రహీమ్ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న 'సమాచార హక్కు చట్టం (ఆర్ టీ ఐ) వారోత్సవాల' సందర్భాన్ని పురస్కరించుకుని, ఈరోజు వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సమాచార హక్కు వికాస సమితి ములుగు జిల్లా అధ్యక్షులు సర్వేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వేశ్వరరావు మాట్లాడుతూ… "ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు సమాచార హక్కు చట్టం-2005 ఎంతో దోహదపడుతుంది. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడు ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగం మరియు పాలనకు సంబంధించిన వివరాలను తెలుసుకునే పూర్తి హక్కు కలిగి ఉన్నారు" అని పేర్కొన్నారు.

అలాగే, చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ వద్ద ఉన్న వివరాలను స్వచ్ఛందంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అధికారులకు మరియు ప్రజలకు ఈ చట్టం పట్ల పూర్తి అవగాహన ఉండాలని ఆయన సూచించారు. గ్రామస్థులు ఈ చట్టాన్ని సరైన రీతిలో వినియోగించుకుని తమ హక్కులను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మహేష్, సరిత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎమ్మెల్యే శంకర్ కీలక చర్చ

- ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డితో సమావేశం..
- ఓటర్ల నమోదు, ఎన్నికల విధివిధానాలపై చర్చ



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూర్ సికే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 07:మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డితో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సమావేశమయ్యారు. బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్లబ్‌హౌస్‌లో బుధవారం ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ, అర్హతలు, ఎన్నికల విధివిధానాలు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తన ఓటు హక్కును నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని నిర్ణయించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ విజయవంతం అయ్యేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. అర్హులైన పట్టభద్రులు ఎలాంటి సందేహాలకు తావులేకుండా ఎన్నికల నిబంధనల ప్రకారం తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చర్చించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సియన్ రెడ్డి, షాద్‌నగర్ నేతలు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, బాదేపల్లి సిద్ధార్థ, కరుణాకర్, మాధవులు, జంగయ్య, నరసింహ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమనికి





- చిన్నంబావి మండల బిఆర్ఎస్ నాయకుల హాజరు
- మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి
- మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి

సి.కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :చిన్నంబావి మండల కేంద్రంలోని గడ్డబస్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబరెడ్డి మాతృమూర్తి మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నంబావి మండలానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరై లలితమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నంబావి మండల మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నరెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పుష్పలత తదితరులు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మందడి చిదంబరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మందడి లలితమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని మందడి లలితమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మందడి చిదంబ రెడ్డి కుటుంబానికి మండలంలోని ప్రతి ఒక కుటుంబం అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ, మరియు సీనియర్ నాయకులు కేశిరెడ్డి చిన్నారెడ్డి, ఉలుపాల మహేశ్వర్ రెడ్డి, దొడ్ల శ్రీధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, వడ్డేమాన్ రామకృష్ణ, ఎత్తం కృష్ణయ్య, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18--35 ఏళ్ల నిరుద్యోగులు, గృహిణులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.



### తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పిలుపు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు, గృహిణులు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పిలుపునిచ్చారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల యువతతో పాటు ఆసక్తి ఉన్న గృహిణులు తమ విద్యార్హతలు, అభిరుచులకు అనుగుణంగా శిక్షణ పొందితే స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.

మహిళల కోసం స్వయం సహాయక సంఘాలు, డ్వాక్రా తదితర కార్యక్రమాల ద్వారా కుట్టుపని, ఫ్యాషన్ డిజైనింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోసీ, మగ్గం పని, హస్తకళల తయారీ, బ్యూటీషియన్, గృహోపయోగ వస్తువుల తయారీ, పిండి వంటలు, ఆహార పదార్థాల తయారీ తదితర రంగాల్లో శిక్షణ పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

యువత కోసం ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, వడ్రంగి, మేస్త్రీ, వెల్డింగ్, వాహనాల మరమ్మతు, సెల్‌ఫోన్ రిపేరింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, శీతలీకరణ పరికరాల మరమ్మతు, కంప్యూటర్, డేటా ఎంట్రీ, గ్రాఫిక్ డిజైనింగ్ వంటి సాంకేతిక రంగాల్లో ఉపాధి ఆధారిత శిక్షణలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ యంత్రాల నిర్వహణ, పాడి పశువులు, కోళ్లు, మేకలు, తేనెటీగల పెంపకం, నర్సరీలు, ఉద్యానవనం, సోలార్ ప్యానెల్ ఏర్పాటు--నిర్వహణ వంటి గ్రామీణ ఉపాధి రంగాల్లోనూ శిక్షణతో పాటు రుణ, ఆర్థిక సహాయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలు, ఉచిత నైపుణ్య శిక్షణలు, అర్హతలు, దరఖాస్తు విధానం తదితర వివరాల కోసం తిరుమలాపురం గ్రామంలోని ఆసక్తి గల యువతీ యువకులు, గృహిణులు గ్రామ పంచాయతీ కార్యదర్శి కొండపల్లి ఉమారాణిని సంప్రదించాలని సర్పంచ్ కోరారు. "నైపుణ్యం పెంచుకుందాం.. ఉపాధి సాధిద్దాం.. స్వయం సమృద్ధి సాధిద్దాం" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ తమకు అనుకూలమైన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## రైతుల సేవే లక్ష్యం..ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా..!

### నందిగామ సింగిల్ విండో చైర్మన్ చంద్రపాల్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నందిగామ సికె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 07:రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల కేంద్రంలో సింగిల్ విండో(ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం)చైర్మన్‌గా చంద్రపాల్ రెడ్డి,వైస్ చైర్మన్‌గా తౌర్య నాయక్, డైరెక్టర్లుగా కేసమోని అంజయ్య యాదవ్, లక్ష్మయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ చంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ,, తనను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానన్నారు.రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చంద్రపాల్ రెడ్డి తెలిపారు.రైతులకు సేవ చేసే అవకాశం తనకు కల్పించినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రైతులు ఎప్పుడు పిలిచినా, ఎక్కడ ఉన్నా అందుబాటులో ఉండి సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు.

రైతుల సంక్షేమం కోసం సింగిల్ విండో ద్వారా అందే సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమనికి

- చిన్నంబావి మండల బిఆర్ఎస్ నాయకుల హాజరు
- మండల సీనియర్ నాయకులు ఉలుపాల మహేశ్వర్ రెడ్డి
- మండల సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ



సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :చిన్నంబావి మండల కేంద్రంలోని గడ్డబస్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబరెడ్డి మాతృమూర్తి మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నంబావి మండలానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరై మందడి లలితమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉలుపాల మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ, దొడ్ల శ్రీధర్ రెడ్డి తదితరులు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మందడి చిదంబరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మందడి లలితమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని మందడి లలితమ్మకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మందడి చిదంబరెడ్డి కుటుంబానికి మండలంలోని ప్రతి ఒక కుటుంబం అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు సీనియర్ నాయకులు ఉలుపాల మహేశ్వర్ రెడ్డి, దొడ్ల శ్రీధర్ రెడ్డి, వడ్డేమాన్ రామకృష్ణ, రిపోర్టర్లు చారకొండ బాబు, సంపంగి శ్రీనివాసులు,పబ్బ రామన్ గౌడ్, జింకల కిరణ్ కుమార్, కోళ్ల ఆంజనేయులు, పెరుమళ్ళ వెంకటేశు రిపోర్టర్లు మరియు వివిధ గ్రామాల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరిగి సొంత గూటికి చేరిన మాజీ మండల కన్వీనర్ మెహ్రాజ్

**సికె.న్యూస్.ఇచ్చోడ** గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వపు నాయకులు, కార్యకర్తలు తిరిగి చేరుతున్న నేపథ్యంలో ఇచ్చొడ మాజీ మండల కన్వీనర్, మాదాపూర్ మాజీ సర్పంచ్ మెహ్రాజ్ బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మెహ్రాజ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కీలకమని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్ పార్టీతో తనకు ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తూ, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానని మాజీ మండల కన్వీనర్ మెహ్రాజ్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రజలు, రైతులతో పాటు పార్టీ మారిన నాయకులు సైతం కేసీఆర్ సారె రావలంటున్నారని అన్నారు. తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరి కేసీఆర్ గారిని ముఖ్యమంత్రి చేసేందుకు గ్రామాల్లో కష్టపడటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, సీనియర్ నాయకులు రషీద్ ఉన్నారు.



## ఆర్టీఐ సాధన కమిటీ రాష్ట్ర, జిల్లా బాధ్యతలకు ఏకగ్రీవ ఎన్నికలు



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 7:** హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) సాధన కమిటీ రెండవ ఆవిర్భావ దినోత్సవం, అవగాహన సదస్సులో వలిగొండ పట్టణానికి చెందిన కందగట్ల మధును తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, కౌడే కృష్ణ కురుమను యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నూతనంగా ఎన్నికైన మధు, కృష్ణ కురుమలను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు తమ హక్కులపై మరింత అవగాహన కల్పించి, పారదర్శకత కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. నూతన బాధ్యతలు చేపట్టిన మధు, కృష్ణ కురుమలు తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కమిటీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమనికి

- చిన్నంబావి మండల అంగన్వాడి టీచర్స్
- చిన్నంబావి మండల ఏఎన్ఎం మెడికల్ ఉద్యోగులు





**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :** చిన్నంబావి మండల కేంద్రంలోని గడ్డబస్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబరెడ్డి మాతృమూర్తి మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నంబావి మండలానికి చెందిన వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్స్ మరియు ఆయాలు, చిన్నంబావి మండల వివిధ గ్రామాల మెడికల్ ఏఎన్ఎం ఉద్యోగస్తులు మందడి లలితమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నంబావి మండల వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎం డాక్టర్స్ నర్సు తదితరులు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మందడి చిదంబరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మందడి లలితమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొని మందడి లలితమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మందడి చిదంబరెడ్డి కుటుంబానికి మండలంలోని ప్రతి ఒక కుటుంబం అండగా ఉంటుంది అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండలములోని, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్స్ మరియు ఆయాలు, వివిధ గ్రామాల ఏఎన్ఎం మెడికల్ ఉద్యోగులు, ఆశా వర్కర్స్, వివిధ గ్రామాల ప్రజలు బంధుమిత్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మందడి లలితమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## కొలగాని శ్రీనివాసరావు గారిని పరామర్శించిన మధిర స్విమ్మర్స్

**మధిర అక్టోబర్ 7 (సికె న్యూస్)ప్రతినిధి.** మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ గౌరవ సలహాదారు ప్రముఖ ఉపాధ్యాయులు కొలగాని శ్రీనివాసరావు ఆరోగ్యం సమస్య కారణంగా వారం రోజులు బెడ్ రెస్ట్ అని డాక్టర్ సూచించగా వారిని వారి స్వగృహం నందు మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యులు కలిసి వారి ఆరోగ్య సమాచారం తెలుసుకుని వారు త్వరగా కోలుకొని ఎప్పటిలా స్విమ్మింగ్ కి రావాలని కోరుకుంటూ వారికి స్విమ్మింగ్ సభ్యులందరూ కలిసి స్నేహపూర్వక పరామర్శ చేసి వారికి ధైర్యంగా ఉండాలని సభ్యులందరూ కోరినారు



పరామర్శించిన వారిలో జంగా శ్రీనివాస్ రెడ్డి తూములూరి రాజా బుస కోటేశ్వరరావు బుస సుమ( మహిళా స్విమ్మర్) కొలగాని కళావతి కొలగాని అరుణ. కళ్యాణపు పున్నయ్య లింగంపల్లి అప్పారావు మహంకాళి వెంకట శ్రీనివాసరావు చల్లా సత్యనారాయణ కోలగాని ప్రసాదరావు అలా ప్రసాద్ రంగశెట్టి శ్రీనివాసరావు శీలం శ్రీనివాస్ రెడ్డి యరమల కోటిరెడ్డి మునగాల తిరుపతిరెడ్డి షూల్యాండ్ పాషా మేకల ఉపేంద్ర షేక్ జానీ వేమిరెడ్డి పిచ్చిరెడ్డి ఒట్టే సైదులు లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీ ఆత్మఘోష మహా ధర్నా.



**సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** అక్టోబర్ 14న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్ -- ఆదివాసీ ఆత్మఘోష మహా ధర్నా" ను విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

ఈ మేరకు బుధవారం భద్రాచలంలోని గిరిజన అభ్యుదయ భవన్‌లో భద్రాచలం ఆదివాసీ సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఆదివాసీల భూమి, హక్కులు, ఉద్యోగాలు, చట్టపరమైన రక్షణలు తదితర సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 14న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నాకు ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

## 42 రకాల వరి సాగు క్షేత్ర సందర్శనం.



ప్రకృతి వ్యవసాయ ప్రయోగాత్మక క్షేత్రంగా పెంటలో 42 రకాల వరి సాగు.



**పద్మనాభం, సి.కె. న్యూస్ అక్టోబర్ 07:** పద్మనాభం మండలం పెంట గ్రామంలో 42 రకాల వరి వంగడాలను సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని రైతు సాధికార సంస్థ (ఆర్వైఎస్ఎస్) జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బుస్సల శ్యామల, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ సందర్శించారు. రైతు సాధికార సంస్థలో ఎన్ఎఫ్ఏ -- హెచ్ఆర్ గా పనిచేస్తున్న బి. శ్రీనివాస్ చక్రవర్తి ఈ క్షేత్రాన్ని రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించేందుకు ప్రయోగాత్మక క్షేత్రంగా నిర్వహిస్తున్నారు. ఈ క్షేత్రంలో 42 రకాల వరి వంగడాలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్నారు. క్షేత్ర సందర్శన సందర్భంగా బి. శ్రీనివాస్ చక్రవర్తి 42 రకాల వరి వంగడాల సాగు విధానం, వాటి ప్రత్యేకతలు, పంట వైవిధ్యం గురించి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బుస్సల శ్యామల, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళకు వివరించారు. ఈ క్షేత్రాన్ని రైతులు సందర్శించి వివిధ రకాల వరి వంగడాలను ప్రత్యక్షంగా పరిశీలించేలా ప్రకృతి వ్యవసాయ ప్రయోగాత్మక క్షేత్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వరి పంటలో పంట వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, స్థానిక వరి వంగడాల పై రైతులకు అవగాహన కల్పించడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పై క్షేత్రస్థాయిలో నేర్చుకునే అవకాశం కల్పించడం ఈ ప్రయోగాత్మక క్షేత్రం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

## కార్యకర్తలే పార్టీ కి బలమైన పునాది.

### గొర్లి ధర్మవరం, వెదురువాడ వైఎస్సార్ నగర్‌లో వైఎస్సార్‌సీపీ ఐడీ కార్డుల పంపిణీ.

**అచ్యుతాపురం, సి.కె. న్యూస్ అక్టోబర్ 07:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం ముందుకు సాగుతోందని అచ్యుతాపురం మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర రావు తెలిపారు. యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు, అచ్యుతాపురం మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర రావు ఆధ్వర్యంలో గొర్లి ధర్మవరం, వెదురువాడ ఆర్అండ్ఆర్ కాలనీ (వైఎస్సార్ నగర్) గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఐడీ కార్డులను స్వీకరించారు. పార్టీకి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను గుర్తిస్తూ, వారిని పార్టీ కార్యక్రమాలతో మరింత సమన్వయం చేసేందుకు ఐడీ కార్డుల పంపిణీ చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర రావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే వెన్నెముక అని అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఐడీ కార్డుల పంపిణీ ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత పెరుగుతుందని, పార్టీ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకుని, వాటి పై స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి కోన బుజ్జి మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. ప్రజలతో నిరంతరం మమేక మై వారి సమస్యలను తెలుసుకుని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను చురుగ్గా నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లాలం రాంబాబు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు ఐడీ కార్డులు అందించడం ద్వారా పార్టీ సంస్థాగత కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను మరింత చైతన్యవంతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమంతో గొర్లి ధర్మవరం, వెదురువాడ ఆర్అండ్ఆర్ కాలనీ వైఎస్సార్ నగర్ గ్రామాల్లో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేకూరి శ్రీను వాసరాజు, మండల సీనియర్ నాయకులు చేపల శ్రీరాములు, గంగూలీ శ్రీను, ఎంపీటీసీ పుర్రె సన్యాసిరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాముర‌మేష్, సీనియర్ నాయకులు మైనర్ రాజు, వైస్ ప్రెసిడెంట్ అన్నవరం రాజు, మహిళా సంఘం కన్వీనర్ పాము సరోజిని, బాలు, రేఖ, అప్పారావు, సత్తిబాబు, బైరాగి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ పంచదార్ల నాగప్పరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజన్న సంజీవి, గ్రామ సీనియర్ నాయకులు లాలం శ్రీనివాసరావు, రాజన్న రాజు, యూత్ లీడర్ కాసు బాబు, గోర్లీ రాజు, లాలం నరేంద్ర, గోర్లీ రామ్ జోగి, గోర్లీ నూకరాజు, మడక కోటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ధాకా.. దూరం!?

ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానంపై బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రెహమాన్ ఢిల్లీ పర్యటన చుట్టూ నెలల తరబడి సాగిన 'ఔనంటూనే కాదనే' దౌత్యం, రెండు అత్యంత సన్నిహిత పొరుగు దేశాల సంబంధాలను అట్టడుగుస్థాయికి చేర్చిందా? ఈ ఏడాది ఫిబ్రవరి 12న జరిగిన ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) మూడింట రెండొంతుల మెజారిటీతో, 209 స్థానాలతో అధికారంలోకి వచ్చింది. తారిక్ రెహమాన్ ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే, ప్రధాని మోదీ ఆయనకు లేఖ రాస్తూ, కుటుంబంతో సహా భారత్ రావాలని ఆహ్వానించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ధాకాలో ప్రమాణ స్వీకారానికి హాజరై, ఆ సందర్భంగా కొత్త ప్రభుత్వంతో భారత్ సహకారాన్ని ప్రకటించారు. ఆగస్టు 23 నుంచి నిర్ణయించిన అధికారిక పర్యటన వాయిదా పడింది. ఇదే సమయంలో, బ్రిక్స్ అధ్యక్ష హోదాలో భారత్, బిమ్స్‌టెక్ ప్రస్తుత అధ్యక్షుడిగా తారిక్‌ను ఢిల్లీలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ఔట్‌రీచ్ సమావేశానికి కూడా ఆహ్వానించింది. కానీ ఆయన హాజరు కాలేదు. బంగ్లాదేశ్ ప్రభుత్వ వాదన ప్రకారం, ఆయనను ప్రధానిగా కాక, బిమ్స్‌టెక్ అధ్యక్షుడిగా మాత్రమే ఆహ్వానించారు, కాబట్టి ప్రభుత్వ ప్రతినిధిని ఎవరినీ పంపలేదు. అనుకూలమైన సమయం వచ్చినప్పుడు ద్వైపాక్షిక పర్యటన ఉంటుందని కూడా ధాకా చెప్పింది. అయితే, ఒక సీనియర్ భారతీయ విశ్లేషకుడి అభిప్రాయం మరోలా ఉంది. ప్రధానిస్థాయిలో, తమ పార్లమెంటు స్పీకర్‌ను, విదేశాంగ మంత్రిని వ్యక్తిగత దూతలుగా పంపి ఆహ్వానం అందించడం భారత చరిత్రలో ఎన్నడూ జరగలేదని, అయినా ధాకా నుంచి అధికారిక స్పందన రాలేదని, తారిక్ వైఖరి గురించి మీడియా కథనాల ద్వారానే ఢిల్లీ తెలుసుకోవాల్సి వచ్చిందని ఆయన విమర్శిస్తున్నారు. తన భారత పర్యటన కంటే ముందు మలేషియా, చైనాల్లో పర్యటించడం ద్వారా, తన నిర్ణయాలు భారత్ ఒత్తిడితో తీసుకున్నవి కావని స్వదేశంలో చాటుకోవడానికే తారిక్ ప్రయత్నించారన్నది ఆయన వాదన.

ఈ విభేదాల మూలంలో అత్యంత కీలకమైన అంశం, షేక్ హసీనా అప్పగింత. 2024 ఆగస్టులో విద్యార్థుల నేతృత్వంలోని ఉద్యమంతో అధికారం కోల్పోయిన హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ గత నవంబర్‌లో ఆమెకు మరణశిక్ష విధించింది. అప్పటి నుంచీ ధాకా, రెండు దేశాల మధ్య ఉన్న అప్పగింత ఒప్పందాన్ని పాటించడం భారత్ బాధ్యత అని వాదిస్తోంది. బీఎన్‌పీ ప్రభుత్వం కూడా ఈ డిమాండ్‌ను కొనసాగిస్తోంది, ఆగస్టులో తారిక్ రెహమాన్ స్వయంగా భారత హైకమిషనర్ దినేష్ త్రివేదిని కలిసి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. భారత్ మాత్రం ఈ అభ్యర్థనను నిర్దేశిత న్యాయ ప్రక్రియ ప్రకారం పరిశీలిస్తున్నామని, నిర్దిష్ట కాలపరిమితి చెప్పలేమని స్పష్టం చేస్తోంది. ఇదే సమయంలో, హసీనా డిసెంబర్ నాటికి స్వచ్ఛందంగా బంగ్లాదేశ్ తిరిగివెళ్లి న్యాయ ప్రక్రియను ఎదుర్కొంటానని చెప్పడం ఒక కొత్త అంశం. ఈ నేపథ్యంలో, ఒక విశ్రాంత భారత దౌత్యవేత్త సూచనను పరిశీలించవచ్చు: హసీనా సురక్షితంగా తిరిగి వెళ్లేలా, అవామీ లీగ్‌పై నిషేధం తొలగి సమ్మిళిత రాజకీయాలు పునరుద్ధరించేలా, ప్రభుత్వాల మధ్య పరస్పర అవగాహనతో కూడిన చర్చల ద్వారా ఒక పరిష్కారాన్ని కుదుర్చుకోవాలన్నది ఆయన ప్రతిపాదన. అయితే ఈ విషయంలో రెండు పక్షాలకూ తమదైన పరిమితులున్నాయి. భారత న్యాయ ప్రక్రియ ఒక నిర్ణీత కాలంలో ముగిసేది కాదని ధాకాకు కూడా తెలుసు, అయినా అప్పగింతను ఒక రాజకీయ షరతుగా ముందుకు తెస్తే, అది ఢిల్లీకి ఆమోదయోగ్యం కావడం కష్టం. మరోవైపు, బంగ్లాదేశ్‌లో భారత్‌పై వ్యతిరేక భావన, ముఖ్యంగా హసీనాకు ఆశ్రయమిచ్చిన తర్వాత, బలంగా ఉందని, ఈ పర్యటన ఆమెను తిరిగి రాజకీయాల్లోకి తెచ్చే ఒక ఉచ్చు అని కొన్ని వర్గాలు భావిస్తాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఇలాంటి వాతావరణంలో, ఏ బంగ్లాదేశ్ నేత అయినా ఢిల్లీ పర్యటనను దేశీయ రాజకీయంగా సమర్థించుకోవడం కష్టమవుతుంది.

ఈ విభేదాల్లో మరో సున్నితమైన అంశం, బంగ్లాదేశ్‌లోని మైనారిటీల, ముఖ్యంగా హిందువుల భద్రత. గత ఏడాది ఏప్రిల్‌లో బ్యాంకాక్‌లో యూనస్‌తో జరిగిన సమావేశంలో మోదీ ఈ ఆందోళనను లేవనెత్తారు. భారత విశ్లేషకుల్లో కొందరు ఇటీవలి హింసాత్మక ఘటనలను, దీపూ దాస్ హత్య కేసులో నిందితులకు బెయిల్ లభించడాన్ని ఉదాహరిస్తూ, బీఎన్‌పీ ప్రభుత్వం ఇచ్చిన భద్రత హామీలు నెరవేరడం

## సంపాదకీయం

లేదని విమర్శిస్తున్నారు. ఈ ఆరోపణలను, ముఖ్యంగా కొన్ని కథనాల్లో కనిపించే తారిక్ ఉద్దేశాలపై తీవ్రమైన వ్యాఖ్యలను, స్వతంత్రంగా ధృవీకరించలేం, బంగ్లాదేశ్ ప్రభుత్వం వీటిని తిరస్కరిస్తుందనే విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. అయితే మైనారిటీల భద్రత, ఏ ప్రభుత్వమైనా నెరవేర్చాల్సిన ప్రాథమిక బాధ్యత, కాబట్టి ఇది ద్వైపాక్షిక చర్చల్లో ప్రధాన అంశంగా ఉండటం సహజమే. ఈ మొత్తం వ్యవహారంలో అసలు నష్టం ఎవరికి? వాస్తవానికి రెండు దేశాలకూ నష్టమే. బ్రిక్స్ సదస్సుకు హాజరుకాకపోవడం ద్వారా ప్రపంచ నేతలతో వ్యక్తిగత సంబంధాలు ఏర్పరచుకునే అవకాశాన్ని ధాకా కోల్పోయిందని, ఇది బీఎన్‌పీ లోపల, వెలుపల విమర్శలకు దారితీసిందని ఒక వాదన ఉంది. భారత్‌కు కూడా ఈ పొరుగు దేశంతో సంబంధాలు మెరుగుపడటం అత్యవసరం. రెండు దేశాల మధ్య 1996లో కుదిరిన గంగా జలాల పంపిణీ ఒప్పందం ఈ ఏడాది డిసెంబర్‌తో ముగుస్తోంది. దాని పునరుద్ధరణపై చర్చలు ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. వాణిజ్యం, ఇంధన సరఫరాలు, అనుసంధాన ప్రాజెక్టులు, సరిహద్దు భద్రత, ఈశాన్య రాష్ట్రాలకు రవాణా మార్గాలు – ఇవన్నీ ఈ సంబంధంపైనే ఆధారపడి ఉన్నాయి. ధాకా తన విదేశాంగ విధానాన్ని చైనా వైపు మళ్లిస్తూ, భారత్‌తో సమతుల్యతకు బదులు బీజింగ్‌కే ప్రాధాన్యమిస్తోందన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. కాబట్టి, ఈ గందరగోళంలో రెండు పక్షాలూ వాస్తవికంగా ఆలోచించాల్సిన సమయం ఇది. భారత్ తన వైపునుంచి, బంగ్లాదేశ్‌లో ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ, హసీనా అంశాన్ని న్యాయపరమైన మార్గంలో పరిష్కరించే ప్రయత్నం చేస్తూనే, ఇతర సహకార రంగాలను దానితో ముడిపెట్టకుండా ముందుకు తీసుకెళ్లాలి. ధాకా కూడా, భారత్ ఆహ్వానాలను నిర్లక్ష్యం చేసినట్టు కనిపించే చర్యలను తగ్గించి, కనీస దౌత్య మర్యాదలను పాటిస్తూ, స్పష్టమైన అధికారిక సమాధానాలు ఇవ్వాలి. రెండు దేశాల ప్రజలు చరిత్ర, సంస్కృతి, ఆర్థిక బంధాలతో ముడిపడి ఉన్నారు. గుర్రం మీద నుంచి దిగి మాట్లాడే చొరవను ముందుగా ఎవరు చూపిస్తారన్నదే ఇప్పుడు నిర్ణయాత్మకం.

### పనికొచ్చే పలుకు



## పెట్టేవాడెప్పుడూ.. పేదవాడు కాడు!

మీ ఫోన్‌లో ఒక యాప్‌కి స్టోరేజ్ ఫుల్ అయిపోయిందని ఊహించుకోండి. కొత్త ఫోటోలు తీయలేరు, కొత్త యాప్‌లు ఇన్‌స్టాల్ చేయలేరు. ఏం చేస్తారు? పాత ఫైళ్లను డిలీట్ చేస్తాం, అంతే కదా? జీవితమూ అలాంటిదే. అన్నీ పట్టుకుని కూర్చునేవాడి చేతులు నిండిపోతాయి, కొత్తదేదీ అందుకోలేడు. ఇచ్చేవాడి చేతులే ఖాళీగా ఉండి, ఎప్పుడూ కొత్తవాటిని అందుకోగలుగుతాయి. అందుకే పెద్దలు చెప్పే మాటొకటుంది: పెట్టేవాడెవడూ పేదవాడు కాడు అని. ఇక్కడ ఒక సహజమైన సందేహం వస్తుంది: "నా జీతమే నెలాఖరుకు సరిపోవడం లేదు, ఇంకా దానమేం చేస్తాను?" ఇది అర్థం చేసుకోదగ్గ ఆలోచనే. ఈ రోజుల్లో ఈఎంఐలు, అద్దెలు, ఖర్చులు మన జేబుల్ని ఖాళీ చేసేస్తున్నాయి. కానీ గమనించండి, దానం అంటే లక్షల్లో ఇవ్వాల్సిన అవసరం లేదు. మీ సంపాదనలో చిన్న భాగమైనా చాలు. ఇంకా సింపుల్: నెలనెలా చిన్న ఎస్ఐపీ వేసినట్టు, ఇతరుల కోసం కూడా "గివింగ్ ఎస్ఐపీ" ఉంచుకోండి. కాఫీ షాప్‌లో ఒక్కసారి ఖర్చయ్యే డబ్బుతో ఎవరికైనా పూట భోజనం పెట్టొచ్చు, పిల్లాడి స్కూల్ ఫీజు షేర్ చేయొచ్చు. దానం సైజులో కాదు, అలవాటులో ఉంటుంది.

ఇక్కడ ఇంకో ముఖ్యమైన విషయం ఉంది. "దానం" అంటే కేవలం డబ్బు అని అనుకోవద్దు. కష్టాల్లో ఉన్న స్నేహితుడికి ఆర్థికంగా సాయం చేయడం ఒక రూపం, కానీ అతను బాధలో ఉన్నప్పుడు కూర్చుని అతని మాట వినడం, కాలేజీలో జూనియర్‌కు నోట్స్ షేర్ చేయడం, ఎవరికైనా ఉద్యోగం విషయంలో గైడెన్స్ ఇవ్వడం, రక్తదానం చేయడం, మీకు తెలిసిన స్కిల్‌ను ఉచితంగా నేర్పించడం.. ఇవన్నీ కూడా దానమే. మీ సమయం, మీ జ్ఞానం, మీ శ్రద్ధ కూడా విలువైన సంపదలే. డబ్బు తక్కువగా ఉన్నా, ఈ మూడూ మీరివ్వగలరు.

ఈ అలవాటును జీవితంలోకి తెచ్చుకుంటే చిన్న చిన్న మార్పులు కనిపిస్తాయి. మొదటిది, మీ ఖర్చుల్లో క్రమశిక్షణ వస్తుంది. నెల ప్రారంభంలోనే "ఇవ్వడం" కోసం కొంత పక్కన పెట్టుకుంటే, అనవసర షాపింగ్, ఇంపల్స్ బయింగ్ తగ్గుతుంది. ఎందుకంటే మీరు డబ్బుకు ఒక ఉద్దేశం ఇస్తున్నారు. రెండోది, "ఇంకా కావాలి, ఇంకా కావాలి" అనే నిరంతర కోరిక తగ్గుతుంది. మీరు ఇతరుల అవసరాలను చూడటం మొదలుపెట్టాక, మీ దగ్గర ఉన్నది ఎంత విలువైనదో అర్థమవుతుంది. మూడోది, మీ చుట్టూ నమ్మకమైన బంధాలు పెరుగుతాయి. ఇచ్చే గుణం ఉన్నవారిని ప్రజలు గౌరవిస్తారు, వారితో కలిసి ఉండాలనుకుంటారు. నాల్గోది, ఒత్తిడి, ఒంటరితనం తగ్గుతాయి, ఎందుకంటే మీరు మీ లోకంకంటే పెద్దదాంట్లో భాగమవుతారు.

ఎలా మొదలుపెట్టాలి?

దీనికి పెద్ద ప్లాన్ అవసరం లేదు. ఈ నెలలోనే ఒక చిన్న లక్ష్యం పెట్టుకోండి. మీకు తెలిసిన, నిజంగా పనిచేసే ఒక సేవా సంస్థను లేదా మీ చుట్టూ ఉన్న అవసరంలో ఉన్న ఒక వ్యక్తిని ఎంచుకోండి. ఎంత ఇస్తున్నారో అదే విధంగా ఆ డబ్బు సరైన చోటుకు చేరుతోందో కూడా ఒకసారి నిర్ధారించుకోండి. నెలకు ఒకసారి ఇదే పని చేయండి. మీ స్నేహితులను కూడా చేర్చుకోండి, ఐదుగురు స్నేహితులు కలిసి చెరో వంద వేసుకుంటే అయిదు వందలతో ఎవరికైనా నిజంగా పెద్ద సాయం చేయొచ్చు.

చివరిగా ఒక మాట..

జీవితాన్ని ఒక ఖాతాలా చూస్తే, మనం తీసుకున్నవి మాత్రమే లెక్కవేస్తాం. కానీ ఇచ్చినవి కూడా మన నిజమైన సంపద. ఇచ్చే గుణం ఉన్నవారు ఎప్పుడూ బాధతో లేదా అసంతృప్తితో వెనుతిరగరు. ఎందుకంటే వారికి తెలుసు: చేతులు ఖాళీ అయినప్పుడే గుండె నిండుతుంది. కాబట్టి ఈ రోజే ఒక చిన్న అడుగు వేయండి. ఇవ్వండి, ప్రశాంతంగా ఉండండి, ఇంకా ఎక్కువ అందుకోవడానికి సిద్ధంగా ఉండండి.

# ఈ.. ప్రశ్నలకు బదులేదీ..!?



ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌లు కలిసి దేశ ఎన్నికల వ్యవస్థను బలహీనపరిచే "కుట్ర"లో భాగమయ్యారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపణ. ఈ వారం అవి మరింత తీవ్రరూపం దాల్చాయి. మంగళవారం ఎన్నికల సంఘం కార్యాలయం వైపు ర్యాలీగా వెళ్తూ, మోదీ, షా, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌లు సీఈసీ సాయంతో "ఓటు చోరీ" ద్వారా దేశాన్ని హైజాక్ చేశారన్నది రాహుల్ వ్యాఖ్య. సీఈసీ రాజీనామా చేసి "అప్రూవర్‌గా మారాలన్నది" డిమాండ్. అధికార పక్షం, ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను పదేపదే తిరస్కరించడమే కాదు, కొట్టిపారేస్తున్నాయి. ఇదంతా రాజకీయ వాదోపవాదాల పరిధి అనుకోవాలి. కానీ ఇంతకంటే లోతైన, అంతగా చర్చకు రాని ప్రశ్న మరొకటుంది. ఎన్నికల యంత్రాంగాన్ని నిజంగా నడిపిస్తున్నది ఎవరు? ఆ యంత్రాంగంలో ఎవరిది ఎంత అధికారం? జవాబుదారీ ఎవరు? రాజ్యాంగం ప్రకారం, సీఈసీ నేతృత్వంలోని ముగ్గురు ఎన్నికల కమిషనర్ల త్రయం (వీరంతా ఐఏఎస్ అధికారులే) వ్యవస్థ వ్యవహారాలను నిర్వహిస్తారు. అయితే ఇటీవలి పరిణామాలు, ఈ త్రయంతోపాటు మరో ముగ్గురు సీనియర్ సివిల్ సర్వెంట్లు.. వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారంటూ విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో, రాజ్యాంగ పరంగా ముగ్గురు, ఆచరణలో ఆరుగురన్న చర్చ మొదలైంది. అయితే, ఆరోపణల్లో ప్రత్యేకంగా పేరు పెట్టిన అధికారులెవరిపైనా ఎలాంటి అక్రమమూ నిర్ధారణ కాలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇక్కడ ప్రశ్న వ్యక్తుల గురించి కాదు, వ్యవస్థ పారదర్శకత గురించి! ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పదినెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు నమోదు చేసినట్టు వచ్చిన నివేదికలు, నిర్ణయాలన్నీ నిజంగా సమష్టిగా తీసుకుంటున్నారా? అన్న సందేహాన్ని బలపరిచాయి.

ఈ ప్రశ్నలన్నింటికీ కేంద్రంగా నిలుస్తున్నది, ఎన్నికల సంఘం సాంకేతిక వెన్నెముక అయిన 'ఎరోనెట్'. ఓటర్ల జాబితా నిర్వహణ వ్యవస్థగా 2018లో ఇది ప్రారంభమైంది. దీన్ని సి-డాక్ సహా ప్రభుత్వ సంస్థలే రూపొందించాయి. 2019లో దేశవ్యాప్తంగా ఈ కొత్త వ్యవస్థకు మారారు. నాలుగేళ్ల తర్వాత, 2023లో 'ఎరోనెట్ 2.0' అమల్లోకి వచ్చింది. అప్పటికి కోట్లాది భారతీయ ఓటర్ల డేటాబేస్ ఒక భారీ జాతీయ డిజిటల్ మౌలిక వసతిగా మారింది. ఓటర్ల జాబితా ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిర్వహించబడుతోంది, పేర్లు చేరుతున్నాయి, తొలగిపోతున్నాయి. ఈ వ్యవస్థ 10.5 లక్షలమంది ఎన్నికల అధికారులతో, 78 కోట్లమందికి పైగా ఓటర్ల వివరాల ధృవీకరణతో, 25 కోట్లకు పైగా ఓటరు గుర్తింపు కార్డుల జారీతో, దాదాపు 125 కోట్ల ఓటరు సమాచార చీటీల తయారీతో ముడిపడి ఉందని ఒక విశ్లేషణ. ఈ విశ్లేషణ ప్రకారం, 2022-23లో టాటా గ్రూప్ సంస్థ టీసీఎస్ ఈ వ్యవస్థ నిర్మాణంలో భాగమైంది. ప్రభుత్వ సంస్థ సి-డాక్ పాత్ర క్రమంగా తగ్గింది; 2023 డిసెంబర్‌నాటి ఈసీఐ నియామక ప్రకటన కూడా ఎరోనెట్ 2.0, సంబంధిత అప్లికేషన్లను టీసీఎస్ అభివృద్ధి చేసినట్టు స్పష్టంగా పేర్కొంది. ఇది రహస్యమేమీ కాదు, బహిరంగ సమాచారమే. ప్రభుత్వాలు తమ సాఫ్ట్‌వేర్ అవసరాల కోసం ప్రైవేటు సంస్థలను నియమించుకోవడం సర్వసాధారణం, దానిలో తప్పేమీ లేదు. అయితే ఇక్కడ అడగాల్సిన ప్రశ్నలు పాలనకు సంబంధించినవి: టీసీఎస్‌ను ఎవరు ఎంపిక చేశారు? ఆ నిర్ణయం నమోదైన మినిట్స్ ఎక్కడ ఉన్నాయి? ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చే, తొలగించే అధికారం ఎవరికి ఉంది? ఆ అధికారాన్ని ఎవరు.. ఎలా పర్యవేక్షిస్తున్నారు? ఈ ప్రశ్నలు ఒక ప్రైవేటు సంస్థపై ఆరోపణ కాదు, రాజ్యాంగ సంస్థ పారదర్శకతకు సంబంధించిన సహజమైన డిమాండ్. ఇదే సందర్భంలో కమిషనర్లు కూడా ఈసీఐ నెట్‌లో ఎన్నికల నమోదు అధికారులకు పూర్తి ప్రవేశం లేదని, కొన్ని చేర్పులు, తొలగింపులు ఐటీ విభాగం ద్వారా కేంద్రీకృతంగా జరుగుతున్నాయని అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వచ్చిన నివేదికలు, ఈ ప్రశ్నలకు మరింత ప్రాధాన్యాన్నిస్తాయి. చట్టం అధికారమిచ్చిన అధికారులు తప్ప మరెవ్వరూ ఓటరు రికార్డులు మార్చలేరని నిర్ధారించే స్వతంత్ర సాంకేతిక ఆడిట్ ఈ సందేహాలకు అత్యుత్తమ సమాధానం కాగలదు.

ఈ చర్చ ఎన్నికల సంఘానికే పరిమితం కాదు. అదే విశ్లేషణ ఉదహరించిన మరో రెండు ఉదాహరణలు, సివిల్ సర్వీసెస్ నుంచి కార్పొరేట్ ప్రపంచానికి, రాష్ట్రస్థాయి అధికార వలయాలకు విస్తరించిన పరిణామాలను సూచిస్తాయి. మాజీ రక్షణ కార్యదర్శి విజయ్ సింగ్ కథ ఇందుకు ఉదాహరణ. మధ్యప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారిగా కెరీర్ ప్రారంభించి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 2007లో కేంద్ర రక్షణ కార్యదర్శిగా సేవలందించిన ఆయన, తర్వాత టాటా ట్రస్టులు, టాటా సన్స్‌లో కీలక బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్‌లో ట్రస్టుల్లో విభేదాల తర్వాత ఆయన టాటా సన్స్ నామినీ డైరెక్టర్ పదవినుంచి తప్పుకున్నారు. ఇప్పుడు, టాటా సన్స్ పునర్వ్యవస్థీకరణ, లిస్టింగ్ అంశంపై ట్రస్టుల ఛైర్మన్ నోయెల్ టాటా, ఆయనతో కూడిన ముగ్గురు ట్రస్టీలు ఒకవైపు, వైస్ ఛైర్మన్లు వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్ మరోవైపు నిలిచి బహిరంగంగా లేఖల యుద్ధానికి దిగారు. మాజీ ఉన్నతాధికారులు పదవీ విరమణ తర్వాత ప్రైవేటు రంగంలో కీలక పదవులు చేపట్టడం చట్టవిరుద్ధం కాదు, ఆయనపై ఎలాంటి అక్రమ ఆరోపణా నిర్ధారణ కాలేదు. కానీ ప్రభుత్వ నిర్ణయాధికారం, కార్పొరేట్ ప్రయోజనాల మధ్య ఉండాల్సిన సరిహద్దులపై, విశ్రాంతి కాలం (కూలింగ్-ఆఫ్) నిబంధనల అవసరంపై ఇది ఒక విస్తృత చర్చను రేకెత్తిస్తుంది. ఉత్తరాఖండ్ అధికార వ్యవస్థపైనా ఇలాంటి ప్రశ్నలే వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధికార యంత్రాంగానికి అధిపతి అయినప్పటికీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ చుట్టూ ఉన్న కొందరు కీలక అధికారులే అసలు అధికార కేంద్రంగా మారారన్న విమర్శ ఉంది. ఇదే సమయంలో బీజేపీ ముఖ్యమంత్రుల పనితీరుపై ఆరెస్సెస్ అంతర్గత సర్వే ఉత్తరాఖండ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు ప్రతికూల మార్కులు ఇచ్చినట్టు మీడియా కథనాలు సూచిస్తున్నాయి. ఈ అన్ని పరిణామాల వెనుక కనిపిస్తున్న ఒకే పాఠం ఏమిటంటే, ప్రజాస్వామ్య సంస్థలు సమర్థంగా పనిచేయాలంటే, నిర్ణయాలు ఎవరు, ఎందుకు, ఏ ప్రాతిపదికన తీసుకుంటున్నారో ప్రజలకు తెలిసేలా పారదర్శకత ఉండాలి. అది ఎన్నికల సంఘమైనా, కార్పొరేట్ బోర్డు రూమ్ అయినా, ఒక రాష్ట్ర సచివాలయమైనా సరే. రాహుల్ గాంధీ ఆరోపణలు రాజకీయ కోణంలో సాగుతున్నాయి, వాటిని నిరూపించాల్సిన బాధ్యత ఆయనపైనే ఉంది; ఈసీఐ కూడా తనపై వస్తున్న సందేహాలను కేవలం ఖండనలతో కాక, స్వతంత్ర ఆడిట్లు, బహిరంగ మినిట్స్, స్పష్టమైన అధికార విభజనతో నివృత్తి చేయాలి. అప్పుడే ఓటరుకు తన ఓటు సురక్షితమన్న నమ్మకం కలుగుతుంది, ప్రజాస్వామ్యానికి అసలైన బలం చేకూరుతుంది! ■



స్పష్టమైన ప్రాధాన్యాలు లేకపోవడం, ఆలోచన లేకుండా పనులు చేసుకుంటూ పోవడం కూడా ఒక రకమైన సోమరితనమే. రోజులో 24 గంటలు చెవి దగ్గర ఫోన్ పట్టుకొని ఎంతో బిజీగా పరుగులు తీస్తున్నట్లు కనిపించినా.. పనులకు ప్రాధాన్యం ఇవ్వడానికి సమయం కేటాయించకపోతే, అది కూడా సోమరితనమే అవుతుంది. బిజీగా ఉండటం వేరు, ఫలితాలు సాధించడం వేరు. పరుగెత్తే ముందు దిశ ఎటో తెలుసుకునే ఒక్క నిమిషం ఆలోచనే, గంటల తరబడి గుడ్డి పరుగు కంటే ఎక్కువ దూరం తీసుకెళ్తుంది. కాబట్టి రోజు మొదలుపెట్టే ముందు, ఏది ముఖ్యమో నిర్ణయించుకోండి; అప్పుడే మీ శ్రమకు అర్థం ఉంటుంది.

-మహాదేవ

### వింతల్లో వింతలు

## 'ఫేమస్ రైడ్'.. కోర్టు మెట్లెక్కిన కేసు



రైడ్ పేరే ఒక పెద్ద వాక్యం –"వరల్డ్ ఫేమస్ గైరేటింగ్ జాన్సన్ మెకానికల్ మెంబర్ బుల్"! లాస్ వెగాస్‌లోని 'ది నెర్డ్' బార్‌లో ఉన్న ఈ విచిత్ర మెకానికల్ బుల్ ఎక్కాలని ఇలినాయ్‌కు చెందిన అంబర్ జబ్రాన్ ప్రయత్నించారు. 2025 నవంబర్ 22న ఆమె కింద పడిపోగా, ప్రధాన షాఫ్ట్ కింద ఉన్న ఖాళీ భాగంలో కాలు ఇరుక్కుని గాయపడ్డారని ఆమె ఆరోపణ. పైగా రైడ్ ఎక్కే ముందు ఎలాంటి వేవర్ (అంగీకార పత్రం) సంతకం చేయించుకోలేదట! ఇప్పుడు నష్టపరిహారం, వైద్య ఖర్చులు కోరుతూ క్లార్క్ కౌంటీ కోర్టులో దావా వేశారు. ఈ ఆరోపణలపై బార్ ఇంకా స్పందించలేదు. పేరులోనే ఇంత గొడవ ఉంటే, రైడ్ ఎక్కే ముందు కాస్త ఆలోచించాల్సిందే!



# విద్యుత్ జమ్వాల్ సైలెంట్ సెన్సేషన్!

బాలీవుడ్ యాక్షన్ హీరో విద్యుత్ జమ్వాల్ మరోసారి తన ప్రత్యేకతతో ఆకట్టుకున్నాడు. ముంబైలో జరిగిన హాలీవుడ్ చిత్రం 'స్ట్రీట్ ఫైటర్' ప్రమోషనల్ ఈవెంట్‌లో ఆయన చేసిన విన్యాసం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది. వేదికపై ఏకంగా 15 నిమిషాలపాటు ఎలాంటి కదలిక లేకుండా, శ్వాసను నియంత్రిస్తూ విద్యుత్ చేసిన ధ్యానం ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేసింది. భారతీయ యుద్ధకళ కలరిపయట్టు, యోగా, ప్రాణాయామంపై తనకున్న పట్టును మరోసారి విద్యుత్ ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పాడు. 'ధల్సిమ్' పాత్రకు సంబంధించిన కాస్ట్యూమ్ లుక్‌లతో ఉన్న వారితో కలిసి వేదికపైకి వచ్చిన ఆయన.. ప్రశాంతంగా కూర్చుని 15 నిమిషాలపాటు ప్రాణాయామం, ధ్యానం చేశాడు. హాలీవుడ్‌లో విద్యుత్ నటిస్తున్న తొలి చిత్రం 'స్ట్రీట్ ఫైటర్'. ప్రముఖ వీడియో గేమ్ ఆధారంగా తెరకెక్కుతున్న సినిమాలో ప్రపంచవ్యాప్తంగా గేమింగ్ అభిమానులకు పరిచయమైన 'ధల్సిమ్' పాత్రలో కనిపించనున్నాడు. యోగాను తన ప్రధాన శక్తిగా ఉపయోగించుకునే ఈ పాత్రకు విద్యుత్ సరిగ్గా సరిపోతాడనే విషయాన్ని ఈ ఈవెంట్ మరోసారి చూపించింది. విద్యుత్ మాట్లాడుతూ.. ప్రాచీన యోగసూత్రాల్లోని ఒక ప్రత్యేకమైన టెక్నిక్‌ను అనుసరించినట్టు తెలిపాడు. శ్వాస నియంత్రణ, ధ్యానం తన జీవితంలో ఎన్నో మానసిక లక్ష్యాలను సాధించేందుకు సహాయపడ్డాయని చెప్పాడు. యువత జీవితంలో ఏదో సాధించాలనే పరుగులో కాసేపు ఆగి ప్రశాంతంగా ఉండటం కూడా నేర్చుకోవాలని సూచించాడు. పారామౌంట్ పిక్చర్స్ నిర్మిస్తున్న 'స్ట్రీట్ ఫైటర్' అక్టోబర్ 16న ఇంగ్లిష్‌తోపాటు హిందీ, తమిళ, తెలుగు భాషల్లో విడుదల కానుంది.

## హాట్ స్టార్!



పార్వతీ నాయర్

## మూడేళ్ల తర్వాత..
# వైష్ణవ్ తేజ్ నెక్స్ట్ ఏంటి?

వైష్ణవ్ తేజ్ తన డెబ్యూ మూవీతోనే టాలీవుడ్‌లో సంచలనం సృష్టించాడు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన 'ఉప్పెన'తో హీరోగా పరిచయమైన వైష్ణవ్.. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి, వైష్ణవ్ తేజ్‌కు మంచి ఓపెనింగ్ ఇచ్చింది. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు మాత్రం 'ఉప్పెన' స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాయి.



'ఉప్పెన' తర్వాత 'కొండపొలం', 'రంగ రంగ వైభవంగా', 'ఆదికేశవ' వంటి చిత్రాల్లో నటించాడు వైష్ణవ్. వీటిలో ఏ సినిమా కూడా అతడి డెబ్యూ మూవీకి వచ్చిన స్థాయి క్రేజ్, విజయాన్ని అందించలేకపోయింది. దాదాపు మూడేళ్లు కావస్తున్నా.. ఇప్పటివరకు అతడి తదుపరి ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రాలేదు. దీంతో వైష్ణవ్ నెక్స్ట్ సినిమా ఎప్పుడు? ఎవరితో? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. తాజాగా వైష్ణవ్ తేజ్ తదుపరి సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ప్రముఖ దర్శకుడు పరశురామ్ పెట్ల దర్శకత్వంలో వైష్ణవ్ ఓ సినిమా చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. గతంలో పరశురామ్ ఓ ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్‌ను ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వచ్చిన నేపథ్యంలో.. అదే కథతో వైష్ణవ్‌తో సినిమా చేయబోతున్నారా? లేక ఇది పూర్తిగా కొత్త ప్రాజెక్టా? అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఇది కేవలం ప్రచారం మాత్రమే. అయితే నిజంగానే ఈ కాంబినేషన్ సెట్ అయితే.. 'ఉప్పెన' తర్వాత వైష్ణవ్ తేజ్‌కు మరో మంచి బ్రేక్ దక్కే అవకాశం ఉంటుందనే ఆసక్తి నెలకొంది.

## యువతకు నిర్మాత రవి క్లాస్..

ఇటీవల బాలీవుడ్‌లో సంచలన విజయాన్ని అందుకున్న సినిమాల్లో 'హనుమాన్ అంశ్' ఒకటిగా నిలిచింది. సౌబినా సత్య ప్రధాన పాత్రలో దర్శకుడు విశాల్ చతుర్వేది తెరకెక్కించిన ఈ డివోషనల్ డ్రామా.. కేవలం రూ.2 కోట్ల బడ్జెట్‌తో రూపొందించి భారీ వసూళ్లు సాధించినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.420 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాబట్టినట్టు చిత్రవర్గాలు చెబుతున్నాయి. హిందీలో మంచి విజయాన్ని అందుకున్న సినిమాను తెలుగులో విడుదల చేసేందుకు కూడా చాలాకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.



ఎట్టకేలకు హోంబలే, మైత్రి డిస్ట్రిబ్యూషన్ సంస్థలు కలిసి తెలుగు వెర్షన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాయి. అక్టోబర్ 9న సినిమా తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన తెలుగు ప్రెస్‌మీట్‌లో మైత్రి నిర్మాత రవి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుత యువత సోషల్ మీడియాలో వ్యవహరిస్తున్న తీరు,ముఖ్యంగా ఏఐ వినియోగం విషయంలో కొందరు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. టెక్నాలజీని సరైన మార్గంలో ఉపయోగించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో యువతకు 'హనుమాన్ అంశ్' వంటి సినిమాలు అవసరమని రవి అన్నారు.ఈ తరహా కథలను చూడటం ద్వారా యువతలో ఆలోచనా విధానంలో కొంతైనా మార్పు రావచ్చని అభిప్రాయపడ్డారు. వినోదంతో పాటు విలువలు, ఆలోచనను అందించే సినిమాలకు ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# దశరథుడిగా.. అరుణ్ గోవిల్

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక పౌరాణిక చిత్రం 'రామాయణం' నుంచి మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చింది. అయోధ్య రాజు దశరథుడిగా నటిస్తున్న సీనియర్ నటుడు అరుణ్ గోవిల్ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. రామానంద్ సాగర్ రూపొందించిన ఐకానిక్ టీవీ సీరియల్ 'రామాయణ్'లో శ్రీరాముడిగా నటించి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అరుణ్ గోవిల్.. దశాబ్దాల తర్వాత అదే రామాయణ కథలో మరో కీలక పాత్రలో కనిపించనుండటం విశేషం. ఒకతరం ప్రేక్షకులకు రాముడిగా పరిచయమైన ఆయన.. ఇప్పుడు అదే రామాయణ ప్రపంచంలో అయోధ్య రాజు దశరథుడిగా కనిపించనున్నారు. 'దశరథుడిగా అరుణ్ గోవిల్' అంటూ చిత్రబృందం ఈ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది. ఇందులో 68 ఏళ్ల అరుణ్ గోవిల్ రాజసంగా అయోధ్య సింహాసనంపై కూర్చున్నట్లు కనిపిస్తున్నారు. ఆయన లుక్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న సినిమాలో రణ్‌బీర్, సాయి పల్లవి సీతారాములుగా నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రంలోని తొలి భాగం నవంబర్ 6న దీపావళి సందర్భంగా విడుదల కానుంది. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలతో పాటు ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ చిత్రం విడుదల కానుంది.





## మాస్ హీరో ట్యాగ్ వద్దు..

'మాస్ హీరో' అనే ముద్ర తనపై ఉండాలని తాను ఎప్పుడూ కోరుకోలేదని నేచురల్ స్టార్ నాని అన్నారు. 'ది ప్యారడైజ్' విడుదల తర్వాత ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన సినిమాల ఎంపిక, హీరోలపై ఉండే అంచనాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారీ యాక్షన్, మాస్ కథలనే ఎంచుకోవాలనే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. "నేను ఎప్పుడూ మాస్ హీరో కావాలని ఆశలు పెట్టుకోలేదు. నా సినిమాల ఎంపికలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. 'దసరా' తర్వాత 'హాయ్ నాన్న'లాంటి సింపుల్ సినిమా చేశాను. మాస్ హీరో అనే ట్యాగ్ కోసం ప్రయత్నించే నటులు ప్రతిసారీ భారీ సినిమాలనే ఎంచుకోవాల్సి వస్తుంది.అలాంటి కథలుచేయాలంటే ఒకరకమైన ఒత్తిడి ఉంటుంది" అని నాని చెప్పారు. అంతేకాదు.. మాస్ ఇమేజ్ కోసం నిరంతరం భారీ సినిమాలు చేయాల్సిన పరిస్థితిలో ఉన్న నటులను చూస్తే తనకు జాలేస్తుందని అన్నారు. ప్రేక్షకుల అంచనాలు, మార్కెట్ లెక్కలు, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకోవాల్సి రావడంతో.. తమకు నచ్చిన సినిమాలు చేసుకునే స్వేచ్ఛ తగ్గిపోతుందని అభిప్రాయపడ్డా రు. అయితే 'దిప్యారడైజ్'కంటే మరింత భారీ, మాస్ సినిమా చేయాల్సి వస్తే తాను సిద్ధమేనని నాని స్పష్టం చేశారు. అది తనపై ఉన్న ట్యాగ్ కోసం కాదని, కథ డిమాండ్ చేస్తే తప్పకుండా చేస్తానని చెప్పేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. ప్రస్తుతం తన కెరీర్ విషయంలో పూర్తిగా సంతృప్తిగా ఉన్నానని నాని తెలిపారు. ఇంతకంటే పెద్ద స్టార్‌గా మారాలనే కోరిక కూడా తనకు లేదన్నారు. సినిమా విజయాన్ని కేవలం కలెక్షన్లతోనో, 'మాస్', 'క్లాస్' అనే ట్యాగ్‌లతోనో అంచనా వేయలేమని నాని అభిప్రాయపడ్డారు.

# థమన్.. ఏకే డేట్ లీక్!?

విక్టరీ వెంకటేష్ హీరోగా, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఆదర్శ కుటుంబం'. భారీ అంచనాలతో రూపొందుతున్న సినిమాకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయం బయటకు వచ్చింది. షూటింగ్ ఇంకా కొంత భాగం పూర్తి కావాల్సి ఉండటంతో.. ముందుగా ప్రకటించిన విడుదల తేదీని మేకర్స్ వాయిదా వేసిన విషయం తెలిసిందే. కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలో అధికారికంగా ప్రకటిస్తామని చిత్రబృందం వెల్లడించింది. అయితే మేకర్స్ కంటే ముందే ఈ విషయాన్ని సంగీత దర్శకుడు థమన్ లీక్ చేసినట్టు తెలుస్తోంది. తాజాగా ఆయన సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్‌లో 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు పేర్కొన్నాడు. అయితే ఆ పోస్ట్ కాసేపటికే డిలీట్ కావడం ఆసక్తికరంగా మారింది. తర్వాత థమన్ మరోసారి అదే పోస్టర్‌ను రిలీజ్ చేసినప్పటికీ.. ఈసారి విడుదల తేదీని ప్రస్తావించకుండా కేవలం అక్టోబర్‌ను మాత్రమే సూచించాడు. దీంతో 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్ 30న విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయనే టాక్ సోషల్ మీడియాలో మొదలైంది. థమన్ పొరపాటున రిలీజ్ డేట్‌ను బయటపెట్టాడా? లేక మేకర్స్ నిర్ణయం మారిందా? అనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది.

